TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867


# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 113 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 29 సెప్టెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హెచ్‌ఆర్సీలో కేసు నమోదు




- కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే వృద్ధురాలు ఆత్మహత్య
- హైడ్రా కూల్చివేతల భయంతో ఆత్మహత్య చేసుకుందంటున్న కుటుంబ సభ్యులు
- హెచ్‌ఆర్సీలో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

**శాసనసభ / హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హెచ్‌ఆర్సీలో కేసు నమోదైంది. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే వృద్ధురాలు హైడ్రా తమ ఇళ్లను కూలుస్తుందనే భయంతో ఆత్మహత్య చేసుకుందంటూ ఆమె కుటుంబ సభ్యులు మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్‌పై హెచ్‌ఆర్సీ కేసు నమోదు చేసింది. హైడ్రా కూల్చివేతల వల్లే తమ తల్లి బలవన్మరణానికి పాల్పడిందని బుచ్చమ్మ కుమార్తెలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు 16063/IN/2024 కింద కేసు నమోదు చేసినట్లు, విచారణ చేపట్టనున్నట్లు మానవ హక్కుల కమిషన్ తెలిపింది. కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన బుచ్చమ్మ అనే మహిళ శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకుంది. హైడ్రా కూల్చివేతల భయంతోనే ఆమె బలవన్మరణానికి పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. యాదవబస్తీలో నివాసముండే శివయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బుచ్చమ్మ దంపతులది పాలవ్యాపారం. వీరు వివిధ ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేశారు. ఆడపిల్లలకు పెళ్లి చేసిన తర్వాత ఒక్కొక్కరికి ఒక్కో ప్లాట్ ఇచ్చారు. నల్ల చెరువు పరిసరాల్లోని వెంకట్రావునగర్, శేషాద్రినగర్‌లోని ఆ స్థలాల్లో ఇళ్లు కట్టించి అద్దెకు ఇచ్చారు. అయితే, నల్ల చెరువులోని ఆక్రమణలకు హైడ్రా అధికారులు ఇటీవల తొలగించారు. చెరువు పరిసరాల్లోని ఇతర నిర్మాణాలను కూడా హైడ్రా కూల్చేస్తుందని ప్రచారం సాగుతోంది. దీంతో తమ ఇళ్లు ఎక్కడ కోల్పోతామోననే భయంతో బుచ్చమ్మ బలవన్మరణానికి పాల్పడింది. ఆ ఇళ్లను కూల్చివేస్తే తమ కూతుళ్లు ఇబ్బందులు పడతారని ఆమె మనోవేదనకు గురైంది.

# 'ఇంటి మహిళే యజమానిగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు'

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం బ్యాంకు ఖాతా, పాన్‌కార్డు సమాచారం అవసరం లేదు**

- కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలన్న సీఎం
- కుటుంబ సభ్యుల పేర్లు, వివరాలు కార్డు వెనుక ఉండేలా చూడాలన్న సీఎం
- ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలన్న సీఎం



**శాసనసభ / హైదరాబాద్ :** కుటుంబ డిజిటల్ కార్డు కోసం బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి సమాచారం సేకరించవలసిన పనిలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలన్నారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉండేలా చూడాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించి రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25 నుంచి 27 వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రలలో పర్యటించి అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయం, ఇతర సంక్షేమ పథకాలలోని డేటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమాచార సేకరణ, వాటిలో ఏయే వివరాలు పొందుపర్చాలి, అప్ డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా సిద్ధం చేసి మంత్రివర్గ ఉపసంఘానికి అందించాలన్నారు. ఉపసంఘం సూచనల మేరకు సమగ్ర జాబితాను సిద్ధం చేసి ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలన్నారు.

## మూసీలో రక్తం పారించాలనుకుంటున్నావా..?



**శాసనసభ / హైదరాబాద్ :** మూసీ ప్రక్షాళన పేరిట.. నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నిర్మాణాలను కూల్చేసేందుకు సిద్ధమైన సీఎం రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగావు. మూసీలో నీళ్లు పారించాలి అనుకుంటున్నావా..? పేదోళ్ల కన్నీళ్లు, రక్తం పారించాలి అనుకుంటున్నావా..? అని రేవంత్‌పై హరీశ్‌రావు మండిపడ్డారు. గాంధీ ఆస్పత్రి వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ హైడ్రా వేధింపులు భరించలేక.. ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికే 3 ఆత్మహత్యలు జరిగాయి. ఇంకా ఎంత మందిని చంపదలచుకున్నావు. బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య. నీ యొక్క తప్పిదాలు, చర్యల వల్ల పేదోళ్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేని కోసం మూసీ సుందరీకరణ చేస్తున్నవ్. ఎంత మందిని పొట్టన పెట్టుకోదలుచుకున్నావ్.. ఈ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి.. వాటిని షరిష్కరించు అని హరీశ్‌రావు సూచించారు. గాంధీ ఆస్పత్రిలోని ప్రయివేటు మెడికల్ షాపుల వద్ద లైన్లలో నిలబడి మందులు కొంటున్నారు. ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే పారాసిటామల్, గ్యాస్ సమస్యకు వాడే మందుల్లేక విలవిలలాడిపోతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేశారు రేవంత్ రెడ్డి. రెసిడెన్షియల్ హాస్టల్‌లో పిల్లలు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. వ్యాధులతో లక్షలాది మంది బాధపడుతున్నారు. ఆ పనుల మీద రివ్యూ చేయమంటే కూల్చే పనిమీద పడ్డడు. నీవు కట్టే పని చేయ్.. హైదరాబాద్‌ను నిలబెట్టే పయత్నం చేయ్. ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకో.. కూల్చివేతలు మానుకో.. పేద ప్రజల ఉసురు పోసుకోవద్దని హెచ్చరిస్తున్నాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు



**ఢిల్లీ / శాసనసభ :** జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇక్కడ అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో జమ్ములో జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... మొదటి రెండు విడతల అనంతరం పోలింగ్ సరళిని పరిశీలిస్తే మొదటిసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీ అవినీతిని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. బీజేపీ గెలుపు తథ్యంగా కనిపిస్తోందన్నారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందన్నారు. బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే మంచి అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. జమ్ములో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ కృషి చేస్తుందన్నారు. జమ్ముకశ్మీర్‌లోని కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీల కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఇప్పుడు ప్రజలు శాంతిని కోరుకుంటున్నారన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంతమాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. ఇది సరికొత్త ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపించాలని ఆర్మీని నిలదీస్తోందన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల.. ప్రజలపై ఉచిత వరాల జల్లులు

### హామీలు ఇవే..

ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్
రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం
18-60 ఏళ్ల మహిళలకు రూ.2000 ఆర్థిక సాయం
రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేత
రైతులకు (ఎంఎస్‌పీ) పంటలకు కనీస మద్దతు ధర హామీ
తక్షణ నష్టపరిహారం కోసం చట్టపరమైన హామీ
రైతు కమిషన్ ఏర్పాటు.. డీజిల్‌పై రాయితీ
పేదలకు 200 గజాల స్థలంలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు
కులాల వారీగా సర్వే నిర్వహిస్తామని హామీ
క్రీమీ లేయర్ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు
యువతకు 2 లక్షల పర్మినెంట్ ఉద్యోగాలు
రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దుతామని హామీ

హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం అక్టోబర్ 8న విడుదల కానున్నాయి. 2019లో బీజేపీ 40 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ 30 సీట్లు గెలుచుకుంది. ఈసారి ఎలాగైనా అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు.

## శ్రీవారి లడ్డూ కల్తీపై దర్యాప్తు కోసం తిరుపతి చేరుకున్న సిట్ బృందం

- గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలో సిట్ ఏర్పాటు
- నేడు తిరుపతి చేరుకున్న సిట్
- తిరుపతిలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో టీటీడీ అధికారులతో సమావేశం



**అమరావతి / శాసనసభ :** తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న ఆరోపణల నేపథ్యంలో, నిగ్గు తేల్చేందుకు ఏపీ ప్రభుత్వం సిట్ ను నియమించిన సంగతి తెలిసిందే. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలోని సిట్ బృందం నేడు తిరుపతి చేరుకుంది. తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్, టీటీడీ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశం దాదాపు రెండున్నర గంటల పాటు సాగింది. కాగా, లడ్డూ కల్తీపై దర్యాప్తు చేసేందుకు సిట్ బృందం మూడ్రోజుల పాటు తిరుపతిలోనే ఉండనుంది. కల్తీ నెయ్యి వాడకం వెనుక ఎవరున్నారన్న కోణంలో సిట్ దర్యాప్తు సాగనుంది. తిరుపతి వచ్చిన సిట్ బృందంలో ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠితో పాటు తిరుపతి ఏఎస్పీ వెంకట్రావు, ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు ఉన్నారు.

## వెంకటరెడ్డి వెనుక వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనుడు ఎవరో అందరికీ తెలుసు



**అమరావతి / శాసనసభ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీకి సంబంధించి వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా, పెద్ద డొంకలు కూడా కదలాలని పేర్కొన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్ లో ఉన్నా విచారణ జరపాలని స్పష్టంచేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకటరెడ్డి అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు. "ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు... నిబంధనలను బేఖాతరు చేసి వారు అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారు. ఎన్జీటీ నిబంధనలను సైతం తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ స్కాంపై ఏసీబీతో విచారణతో పాటు, సమగ్ర దర్యాప్తు జరిపించాలి. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరులపై దోపిడీపై సీబీఐ విచారణ కోరండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## సీఎం చంద్రబాబుతో లులు గ్రూప్ యాజమాన్యం భేటీ



**అమరావతి / శాసనసభ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో లులు గ్రూప్ ఇంటర్నేషనల్ చైర్మన్ యూసుఫ్ అలీ భేటీ అయ్యారు. ఉండవల్లిలోని తన నివాసంలో మధ్యాహ్నం దాదాపు రెండు గంటల పాటు ముఖ్యమంత్రితో లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ సమావేశం అయ్యారు. ఆయనతో పాటు వచ్చిన బృందంతో రాష్ట్రంలో పెట్టుబడులపై చంద్రబాబు చర్చించారు. విశాఖలో మాల్, మల్టీప్లెక్స్, విజయవాడ, తిరుపతిలో హైపర్ మార్కెట్, మల్టీప్లెక్స్ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కావడంతో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ లులు గ్రూప్ ఆసక్తి చూపించింది. ఆ సంస్థ చైర్మన్ తన బృందంతో వచ్చి ముఖ్యమంత్రిని కలిశారు. లులు గ్రూప్ చైర్మన్ తో సమావేశం సందర్భంగా పెట్టుబడులకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు తాము సహకారం, ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. లులు గ్రూప్ తిరిగి ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంపై ముఖ్యమంత్రి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. లులు గ్రూప్ వంటి సంస్థల రాకతో పారిశ్రామిక వేత్తల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి, చర్చ జరుగుతుందని, ఇది రాష్ట్రానికి మేలు చేస్తుందని సిఎం అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి తాము తీసుకువస్తున్న నూతన పాలసీల గురించి చంద్రబాబు లులు గ్రూప్ చైర్మన్ కు వివరించారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు. లులు గ్రూప్ చైర్మన్‌తో పాటు హాజరైన సంస్థ ప్రతినిధులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సత్కరించారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 సెప్టెంబర్ - 2024

# కొండ్రు చంద్రశేఖర్ రెడ్డి మృతి బాధాకరం

## - ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ,

కొం(డెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భౌతికానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ. ఎమ్మెల్యే,



**బద్వేలు, , శాసనసభ, సెప్టెంబర్ 28 :**బద్వేలు కి చెందిన వైసీపీ శాప్ మాజీ డైరెక్టర్ కొండ చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్య కారణంగా (నిన్న అనగా మంగళవారం రాత్రి ) కన్నుమూశారు, ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ DC గోవిందరెడ్డి, ఎంఎల్ఏ డాక్టరు సుధ వారి స్వగృహం కు వెళ్లి చంద్రశేఖర్ రెడ్డి భౌతికాయనకి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు .చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, పుత్తా శ్రీరాములు, పోన్నవోలు బ్రహ్మానంద రెడ్డి, పంగా చేన్న కృష్ణారెడ్డి, సింగసాని శివయ్య, ముడమళ్ళ ప్రభాకర్ రెడ్డి, కరెంటు నర్సారెడ్డి, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి, మాధవరెడ్డి, తో పాటు పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఎన్డీఏ కూటమి విఫలం

## కాంగ్రెస్ కమిటీ శ్రేణుల నిరసన:థాలి బజావో!



**రాయచోటి , శాసనసభ, సెప్టెంబర్ 28 :**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'థాలి బజావో' నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన నూరు రోజులు దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో కరపత్రాలు పంచి పెట్టి,ప్రజలకు మాయ మాటలు చెప్పి, అధికారాన్ని చేపట్టాక టిడిపి, జనసేన, బిజెపి అగ్రనాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఎంతో నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు కూటమి ప్రభుత్వం మోసం చేయడం అన్యాయమన్నారు.ఎన్నికల హామీలను పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు అమలు చేస్తుంటే మన కూటమి ప్రభుత్వం నిద్రపోతుందని విమర్శించారు.సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ తో పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలు, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, డిసిసి మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి, డిసిసి చీఫ్ సెక్రటరీఅమీర్ లు ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు రాయచోటి చెన్న కృష్ణ, సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, దర్బార్, మహమ్మద్ అలీ ఖాన్, మహ్మద్ రఫీక్, సద్దాం, నాయబ్ సాబ్, షఫీ, రవి, శివకృష్ణ, వెంకటాద్రి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మౌలిక వసతుల కోసం సౌచాలయ నిర్మాణం కోసం స్థల పరిశీలన



స్థలం పరిశీలన చేస్తున్న అధికారులు దృశ్యం

**అమరాపురం , శాసనసభ, సెప్టెంబర్ 28 :**అమరాపురం మండలం లోని ప్రసిద్ధి గాంచిన హేమవతి హేంజెరు సిద్దేశ్వర దేవలాయనికి వచ్చే భక్తులు సౌకర్యం కొరకు సౌచాలయ స్నానపు గదులు నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లికార్జున్ డి ఈ మను నాయక్ ఏ ఈ హరి కొత్తగా సౌచాలయాలను ఏర్పాటు కు స్థల పరిశీలన చేశారు. అందులో భాగంగా హేమావతి పురాతన ప్రసిద్ధిగాంచిన ఎంజారు సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించడం జరిగింది అందుకు ఆలయ ప్రాంగణంలో ఆర్డబ్ల్యూఎస్ తరపున 2 ఓహెచ్ఎస్ ట్యాంకును ఏర్పాటు చేయడానికి ప్రత్తిపాదన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ టిఎన్టియు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈ రామచంద్ర యాదవ్ ఎంపీటీసీ ఓంకార్ స్వామి క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి బూత్ కన్వీనర్ శ్రీనివాస్ పంచాయతి అధ్యక్షులు తిప్పేస్వామి పంచాయతీ కార్యదర్శి నరేష్ శివరం యూనిటీ ఇన్చార్జ్ ప్రభు మాజీ ఎంపీటీసీ శివ కుమార్ యాదవ్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ ఓబుల్ రాజు భూత్ ఇంచార్జ్ రంగస్వామి మరియు హేమావతి పంచాయితీ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విధ్యతో పాటు వృత్తి విద్యలపై కూడా అవగాహన ఉండాలి :

## గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారథి




**రైల్వే కోడూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** మనిషి జీవనానికి తినడానికి ఆహారం, ఉండటానికి నివాసం వారి ఆత్మ గౌరవం కాపాడుకోవడానికి దుస్తులు కూడా అంతే అవసరమని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారథి అన్నారు. వృత్తి విద్య సందర్శనలో భాగంగా ఓబులవారిపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులు రైల్వేకోడూరు డా.గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలకు టైలరింగ్ వృత్తి, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల పై ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి డ్రెస్ కటింగ్ విధానాలను వివరించారు. విధ్యతో పాటు వృత్తి విద్యలపై కూడా మహిళలు అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.పాఠశాలల్లో కూడా గ్లోబల్ ట్రస్ట్ ద్వారా వృత్తి విద్యలపై శిక్షణ ఇస్తామన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ వృత్తి విద్యా అధ్యపకురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు వృత్తి విధ్యలలో రాణించుటకు ఇటువంటి సందర్శనలు ఉపయోగపడతాయని ఈ అవకాశం ఇచ్చిన ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి కి కృతజ్ఞతలు తెలిపారు. ట్రైనర్ పాలెంకోట పద్మావతి, ఓబులవారిపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ అధ్యపకురాలు లక్ష్మీ ప్రసన్న విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ (బి) ప్లస్ గర్ల్స్ జూనియర్ కాలేజి లో

## మీకు తెలుసా - హెచ్ఐవి / ఎయిడ్స్ అవగాహన సదస్సు.





**బద్వేలు, శాసనసభ, సెప్టెంబర్ 28 :** ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూలన మండలి మరియు వై.యస్.ఆర్ కడప జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ మరియు చైల్డ్ ఫండ్ ఇండియా వారి ఆధ్వర్యంలో "మీకు తెలుసా " Intensified IEC campaign -2024 అవగాహన కార్యక్రమం ను జెడ్ పి హెచ్ ఎస్ (బి) ప్లస్ గర్ల్స్ జూనియర్ కాలేజి, బద్వేల్ నందు - మీకు తెలుసా - హెచ్ఐవి / ఎయిడ్స్ అవగాహన సదస్సు నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ శ్రీనివాసులు , కళాశాల సిబ్బంది జెకరయ్య, ఓబయ్య, రవీంద్ర రెడ్డి, వెంకట సుబ్బయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ సి టి సి కౌన్సిలర్ శ్రీనివాసులు మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు రెండు నెలలపాటు (ఆగస్టు 12 నుండి అక్టోబర్ 11 వతేది వరకు) న్యాకో (NACO) నేతృత్వంలో " మీకు తెలుసా" రాష్ట్రస్థాయి "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేసారు. చైతన్య ఎడ్యుకేషల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది మాబుచాన్ మాట్లాడుతూ HIV/AIDS, ప్రసార మార్గాలు, HIV చట్టం 2017, 1097 టోల్ ఫ్రీ నంబర్పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఈఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మాబుచాన్, వన్నురమ్మ, చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది కవిత పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లులో లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైనా చర్యలు తప్పవు,

## - ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్,





**బద్వేలు, శాసనసభ, సెప్టెంబర్ 28 :** స్కానింగ్ సెంటర్లులో లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైనా చర్యలు తీసుకొను బడునని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్ అన్నారు. బద్వేలు నందు సబ్ డిస్ట్రిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ, స్థానిక ఎన్జీవోం నందు నిర్వహించారు , ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారి పల్లె మరియు గోపవరం వైద్యాధి కారులు మరియు హెల్త్ సిబ్బంది సమావేశ పరచి,ఈ సమావేశములో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ లు రేడియాలజిస్ట్ మరియు చిన్నపిల్లల నిపుణులు మరియు స్త్రీ నిపుణులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు సమావేశపరిచి పి. సి.పి. ఎన్. టీ 1994 చట్టం పైన అవగాహన కల్పించి, ఆడ మగ ఇద్దరూ సమానులని పేర్కొనడమైనది, ప్రైవేట్ స్కానింగ్,ప్రభుత్వ స్కానింగ్ నందు లింగ నిర్ధారణ జరిగినట్లయితే తీవ్రమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేసారు , పట్టణంలో ప్రైవేట్ స్కానింగ్లు మరియు ప్రభుత్వ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ లింగ నిర్ధారణ పైన పి. సి. పి. ఎన్ టీ చట్టం1994 పైన అవగాహన కల్పించారు , ఈ కార్యక్రమంలో రేడియాలజిస్ట్ , స్త్రీ వ్యాధి నిపుణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేయు వైద్యాధికారులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ , డాక్టర్ శరత్ చంద్ర ,డాక్టర్ వై శ్రీనివాసులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళీకృష్ణ,హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య ,హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఏ ఎన్. ఎం లు,మరియు హెల్త్ సూపర్వైజర్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మునయ్య పాల్గొన్నారు.

# అనాధ పిల్లల కు విద్యుత్ ఉద్యోగులు సహాయం.

## షాలోమి అనాధ పిల్లల చారిటబుల్ ట్రస్ట్ విద్యార్ధులకు బట్టలు పంపిణీ

### - జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ



**బద్వేలు, , శాసనసభ, సెప్టెంబర్ 28 :** బద్వేలు సున్నితనగర్లోని షాలోమి అనాధ పిల్లల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ పిల్లల ఆశ్రమమునకు కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం తరపున 35 వేల రూపాయలతో 22 మంది పిల్లలకి ఒక్కొక్కరికి రెండు జతల స్కూల్ యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ మాట్లాడుతూ నిత్యం ఒత్తిడిలో విధులు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు.విద్యుత్ ఉద్యోగులు ప్రతి ఇంట్లో వెలుగులు నింపడమే కాకుండా ఈ విధంగా సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం హర్షించదగ్గ విషయమని.ప్రార్థించే పెదవులకున్న సాయం అందించే చేతులు మిన్న అని తెలియజేస్తూ విద్యుత్ ఉద్యోగులు నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాల వలన అనాధ పిల్లలకు చేయూతనివ్వడం మంచి ఆనందాన్నిస్తుందని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని విద్యుత్ సేవా సంఘం వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ మరియు సామాజిక సేవ సంఘ అధ్యక్షులు డి నాగరాజు , సేవా సంఘం జనరల్ సెక్రెటరీ ఎంవి. చలపతి , మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణి కృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర శేఖర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవం



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ , శాసనసభ, సెప్టెంబర్ 28 :** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో మొదటిసారి గా ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా భారత్ కళా మహోత్సవం పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు బుధవారం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాష్ట్రపతి భవనం ఓ ఎస్ డి స్వాతి షాహీ,రాష్ట్రపతి భవనం ఇంటర్నల్ ఫైనాన్సియల్ అడ్వైసర్ శ్రీ సునీష్, ఈశాన్య హస్తకళలు, హ్యాండ్లూమ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బ్రిగేడియర్ రాజీవ్ కుమార్ సింగ్, రాష్ట్రపతి భవనం పిఆర్ఓ శ్రీ కుమార్ సమరేష్, రాష్ట్రపతి నిలయం పరిపాలనాధికారి డాక్టర్ కె.రజనీ ప్రియా మాట్లాడుతూ బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఈనెల 29 నుండి అక్టోబర్ 6 వరకు భారతీయ కళా మహోత్సవ పేరుతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను ఈనెల 28న సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారని కె.రజనీ ప్రియా చెప్పారు.ఈ ఉత్సవాల్లో 8 ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 4,00 మంది కళాకారులు ఈ మహోత్సవంలో పాల్గొని వారి సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని చెప్పారు.అలాగే ఆయా రాష్ట్రాలకు చెందిన 300 మంది చేతి వృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కూడా ఈ మహోత్సవంలో ప్రదర్శనకు ప్రదర్శిస్తారని వెల్లడించారు.హౌ ఈశాన్య రాష్ట్రాలకు వంటకాలు,ఆహార పదార్థాలు కూడా ఇక్కడ ప్రదర్శిస్తారని చెప్పారు.సందర్శకులు కార్యక్రమాలు వీక్షించడంతోపాటు, ఆయా రాష్ట్రాల ఆహార పదార్థాల రుచులను కూడా ఆరగించవచ్చని తెలిపారు.ఈకార్యక్రమాన్నిహౌచూడాలను కునే వారు రాష్ట్రపతి నిలయం వెబ్సైట్ ద్వారా కానీ రాష్ట్రపతి నిలయాన్ని వద్ద ఉన్న కౌంటర్ వద్ద గాని వివరాలు నమోదు చేసుకొని ఉచిత ఎంట్రీ పాసులు పొందవచ్చని,సందర్శకులుసెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 6, 2024 వరకు ఉదయం 10:00 గంటల నుండి 8:00 గంటల వరకు మహోత్సవాన్ని సందర్శించ వచ్చుఅని కె.రజనీ ప్రియ తెలిపారు...

# మార్కాపురం గవర్నమెంట్ ఆసుపత్రిలో

## రోగులకు సరైన వైద్యం అందక అల్లాడిపోతున్న వైనం

### ఇది గవర్నమెంట్ హాస్పిటల్ హ లేక అవినీతి హాస్పిటల్ హ అంటున్న రోగులు




**మార్కాపురం,, శాసనసభ, సెప్టెంబర్ 28 :** పేరుకు మాత్రమే పేదవారికి వైద్యం వైద్యం కోసం వచ్చిన రోగుల్ని నామమాత్రం కూడా పట్టించుకోని వైనం వైద్యం చేపించుకోవాలి అంటే రెకమండేషన్లు కావాల్సిన పరిస్థితి శాసనసభ్యులు చెప్పినా కానీ మాకేంటి మేము రిఫర్ చేసేది చేసేది అంటున్న వైద్యశాలలోని డాక్టర్లు అంబులెన్స్ లో రోగి వెళితే రోగి బంధువులే హాస్పటల్లోకి స్ట్రక్చర్ పై హాస్పటల్ లోకి తీసుకెళ్లాల్సిన వైనం డబ్బులు ముట్టితే కానీ పనిచేయని హాస్పటల్లోని సిబ్బంది. ట్రీట్మెంట్ కి అవసరమైన కాటన్ ఇతర ఇతర వస్తువులు రోగులే కొనుక్కొని రావాలని చెబుతున్న డాక్టర్లు మేము ప్రైవేట్ హాస్పటల్ చెప్తాము అక్కడికి వెళ్ళండి అని రిఫర్ చేస్తున్న డాక్టర్లు మాకు మెరుగైన వైద్యం దొరకదా అని ఆవేదన పడుతున్న రోగులు హాస్పటల్ లో ఉండే నర్సులు మొబైల్ ఫోన్లలో మునిగిపోయి రోగుల్ని కూడా పట్టించుకోని వైనం హాస్పటల్ ఉన్నత డాక్టర్స్ కి తెలిసే జరుగుతున్నదా లేకపోతే చూసి చూడనట్టుగా ఉంటున్నావైనమా ప్రజలు అయోమయం.

# బీజేపీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాళ్ ఘనంగా జయంతి.

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్,



**బద్వేలు, శాసనసభ, సెప్టెంబర్ 28 :** బీజేపీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన - బీజేపీ నాయకులు జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ తో పాటు పలువురు.బద్వేలు పట్టణంలో నెల్లూరు ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని, సభ్యత్వ నమోదు కార్యక్రమం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి ,అశోక్ కుమార్ రెడ్డి ,జనరల్ సెక్రటరీ సురేంద్ర, బొమ్మనా రాము మరియు బీజేవైఎం కమిటీ సభ్యులు కట్టారు రామయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

# భూ దందాలకు నిలయంగా సిద్ధవటం అక్రమ ముటేషన్ లతో భూ మార్పిడి

## చట్ట విరుద్ధంగా డీకేటీ భూముల యాజమాన్య మార్పిడి

**సిద్ధవటం , శాసనసభ, సెప్టెంబర్ 28 ::** డీకేటి భూములను పప్పులు బెల్లం లా పంచుతున్న సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయ అధికారులు సిద్ధవటం మండల పరిధిలోని టక్కొలి యస్.రాజంపేట సిద్ధవటం పెద్దపల్లి మరికొన్ని రెవిన్యూ గ్రామాలలో డీ పట్టా ఇచ్చిన భూములను అమ్మకూడదు - కొనకూడదు అనే చట్టం చెబుతున్న నిబంధనలేవి పట్టనట్లు సిద్ధవటం రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు. డీకేటి భూములను వేరే వాళ్ళకి అమ్మడం కొనడం చట్ట వ్యతిరేకమైన పనులను వ్యతిరేకించాల్సిన రెవెన్యూ అధికారులు మూటేషన్ ద్వారా పట్టాదారుని యాజమాన్య హక్కులు యదేచ్ఛగా భూమార్పిడి చేసి డికేటి భూములు కొన్న వారికి యాజమాన్య హక్కులు మార్పు చేసి పట్టాదారు పాసుబుక్కులు మంజూరు చేయడం ఎంతవరకు సబమని పలువురు బాహాటంగానే చెబుతున్నారు. లక్షల్లో లంచాలు తీసుకొని ప్రభుత్వ డీకేటి భూములని ఎవరి పేర కావాలంటే వారి పేరిట మారుస్తున్నారు. ఇది చట్ట రీత్యా నేరం. చట్టం అంటే రెవెన్యూ అధికారుల చుట్టంగా మారింది. ఈ తంతు అంతా టిడిపి అధికారంలో ఉండగానే జరగడంపై సిద్ధవటం రెవిన్యూ అధికారుల అక్రమాల పై త్వరలో జిల్లా సర్వోన్నత అధికారి దృష్టికి తీసుకుపోతామని పలువురు అధికార పార్టీ టిడిపి నాయకులు చెబుతుండడంపై పలువురు స్వాగతిస్తున్నారు

# లక్ష పదివేల రూపాయలు ఆర్థిక సహకారం.



**బద్వేలు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** బద్వేలు అఖిల భారతీయ యాదవ సంఘం ఆధ్వర్యంలో లక్ష పదివేల రూపాయలు ఆర్థిక సహకారం.బద్వేలు తాలూకా చిన్న గోపవరం గ్రామ వాసి బుర్రి వరద యాదవ్ బ్రతుకుతెరువు కోసం కువైట్ వెళ్ళాడు అక్కడ కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు.వారి కుటుంబానికి అండగా నిలవడం కోసం బద్వేలు యాదవ్ బృందం వారు ఒక లక్ష పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, గోపవరం పంచాయతీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య ,యర్రగొల్ల గోపాలస్వామి యాదవ్, రామనబోయిన శ్రీనివాస్ యాదవ్,సన్నీబోయిన సుబ్బారాయుడు యాదవ్, పునగాన చంద్రశేఖర్ యాదవ్,గోగుల ప్రసాద్ యాదవ్, పిన్ని బోయిన వెంకటరత్నం యాదవ్,పలువురు యాదవ పెద్దలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నెరవేర్చబోతున్న నాయకుడు చంద్రబాబు

## టీడీపీ రాష్ట్ర ఉప అధ్యక్షుడు పెర్ల పర్థ సారథి రెడ్డి



**వేముల, శాసనసభ, సెప్టెంబర్ 28 :**వేముల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు . తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థ సారథి రెడ్డి గారు ఆతిథ్యం వహించారు. సభకు హాజరైన ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ గారు చంద్రబాబు నాయుడు గారు వందరోజుల పరిపాలన ఒక సువర్ణ పరిపాలనని ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల శ్రేయస్సు ముఖ్యమని భావించిన నాయకుడు ఆనీ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంపుగాని ఉద్యోగాల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ గానీ గత నెలలో వచ్చిన వరదల లో ప్రజల కష్టాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల వందనములు పొందిన నాయకుడు ఆని వెల్లడించారు .చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం వాగ్దానాలను నెరవేర్చబోతున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు.

## నేడు దువ్వూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**దువ్వూరు శాసనసభ, సెప్టెంబర్ 28** :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దువ్వూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరగనుందని ముస్లిం మైనారిటీ నాయకులు తాహిర్ హుస్సేన్ తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులందరూ పాల్గొంటున్నారని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని దువ్వూరు మండల కేంద్రంలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు వినియోగించుకోవాలని కావున ప్రతి ఒక్కరూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## లంక మల్ల అటవీ ప్రాంతంలో క్యూబింగ్ అటవీ క్షేత్ర అధికారి కళావతి



**సిద్ధవటం శాసనసభ, సెప్టెంబర్ 28** : సిద్ధవటం మండలం లంకమల అభయారణ్యంలో బుధవారం అటవీ క్షేత్ర అధికారి కళావతి ఆధ్వర్యంలో గొల్లపల్లి బీట్ నందు సమస్యాత్మక ప్రదేశాల్లో క్యూబింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ కొండ సంపద కొల్లగొట్టే వారిపై ఆచూకీ కోసం క్యూబింగ్ అణువణువునా నిర్వహించామని మరి కొన్ని రోజులు సిద్ధవటం అటవీ ప్రాంతంలో కొన్ని అనుమానితుల ప్రదేశాల్లో క్యూబింగ్ నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు ఎవరైనా కూడా కొత్త వ్యక్తులు పల్లె ప్రాంతాల్లో సంచరిస్తే మాకు సమాచారం తెలపాలని అటవీ ప్రాంతంలో చెట్లను ఎవరు కొట్టకూడదని రాత్రి వేళలో కూడా కొన్ని ప్రదేశాల్లో నిఘా వేసి ఉంచామని అన్నారు పాత నేరస్తుల కదలికలు ఎప్పటికప్పుడు అన్ని సమాచారం తీసుకుంటూ వారిపై కూడా నిగా ఉంచామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు రోళ్ళ బోటు ఎఫ్ బి ఓ బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**పెద్దతిప్ప సముద్రం , శాసనసభ, సెప్టెంబర్ 28** : మండల కేంద్రం పిటియంలో గ్రామంలో వెలిసిన ప్రసన్న పార్వతి సమేత వీరుపాక్షేశ్వర స్వామి ఆలయంలో ఆలయ నిర్వహకులు సనిగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి శివ పార్వతులను అందంగా అలంకరించి ఆరుద్ర నక్షత్రం లో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన వితరణ ఏర్పాటు చేసినట్లు ఆకుల మల్లికార్జున. శివాలయం సేవకులు తెలిపారు.

## రైతులకు ఉలవలు పంపిణి చేసిన టీడీపీ మండల కన్వీనర్ గణేష్



**అమరాపురం , శాసనసభ, సెప్టెంబర్ 28** : అమరాపురం మండలం వలస గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు సచివాలయం కేంద్రం లో మండల కన్వినర్ గణేష్ ఆధ్వర్యంలో ఉలవలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాటాడుతూ రైతులకు 80%సబ్సిడీ తో ఉలవలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు రైతు సేవ కేంద్రం దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకొన్నా వాళ్లకు పంపిణి చేస్తారాని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో మండల కన్వినర్ గణేష్, మాజీ మండలం టీడీపీ కన్వినర్ శివారుద్రప్ప, మంజునాథ్, టీడీపీ సీనియర్ నాయకులు, పంచాయతీ కార్యదర్శి ఈరన్న, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనోవికాసానికి చెకు ముఖి పరీక్షల ప్రాధాన్యత



**కలసపాడు , శాసనసభ, సెప్టెంబర్ 28** :విద్యార్థుల మనోవికాసానికి వారి విజ్ఞానాన్ని పెంపొందించుటకు చెకుముకి పరీక్షల ప్రాధాన్యత ఎంతో అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి అన్నారు . మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు బుధవారం సుమారు 100 మంది విద్యార్థులకు పోటీ తత్వ పరీక్షలైన చెకుముకి పరీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్దేశించి ఆమె మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల మీదనే కాకుండా మేధస్సుకు పదునుపెట్టే జనరల్ నాలెడ్జ్ మీద కూడా అవగాహన కలిగించే ఇలాంటి పరీక్షలు విద్యార్థులకు ఎంతో అవసరమని, సరికొత్త పద్ధతి లో గణితం, సైన్స్ ఇంకా అనేక అంశాలపైన ఉన్న ప్రశ్నలను అవగాహన చేసుకొని చక్కటి క్రమపద్ధతిలో జవాబులను గుర్తించి వారి మనో విజ్ఞానాన్ని వికసింప చేసేందుకు ఈ పోటీ పరీక్షలు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల జన విజ్ఞాన వేదిక సెక్రటరీ జి గురవయ్య, సైన్స్ ఉపాధ్యాయులు రమణాచారి, శ్రీనివాసులు, కృష్ణవేణి ,తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులలో పంటలు సాగు చేయాలి

### - వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు , శాసనసభ, సెప్టెంబర్ 28** : మండలపరిధిలోని కృష్ణంపల్లి గ్రామ పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన ప్రధాన పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి మరియు సేంద్రియ వ్యవసాయ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## లడ్డు అపవిత్రం భావితరాలకు శాపం

### కఠిన చర్యలు చేపట్టి భక్తులకు నమ్మకం కలిగించాలి

### భారతీయ ప్రజా సేవ పార్టీ జాతీయ అధ్యక్షులు ఎస్ వి రమణారెడ్డి



**బద్వేలు , శాసనసభ, సెప్టెంబర్ 28** : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డును అపవిత్రం చేయడం భావితరాలకు శాపంగా మారిందని, ఈ విషయం పైన కఠిన చర్యలు చేపట్టి భక్తులకు నమ్మకం కలిగించాలని భారతీయ ప్రజాసేవ పార్టీ జాతీయ అధ్యక్షులు ఎస్వీ రమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తిరుమలలో లడ్డుతోపాటు అన్ని తినుబండారాల విషయం భయాందోళన కలిగిస్తుందన్నారు. లడ్డులో జంతువుల కళేబరాల ఆయిల్ ను మిక్స్ చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను గాయపరిచిందన్నారు. వెంటనే సంబంధిత అధికారుల పైన విజిలెన్స్ ఎంక్వైరీ వేయించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందన్నారు. సనాతన ధర్మం లో హిందువులు ముడుపులు కట్టుకుని పిల్ల, పాపలతో తిరుమల కి వెళ్లి తలనీలాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామిని పూజించే తిరుమలలో ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి విషయం జరగడం అత్యంత హేయమైన చర్య అన్నారు. తిరుమల పై ఉన్న అన్యమతస్థులను కూడా అక్కడ నుంచి పంపించి వేసి వేరే దగ్గర పోస్టింగ్స్ ఇవ్వాలన్నారు. అంతేకాకుండా మునుపటి ప్రభుత్వంలో తిరుమల పై అనేక అన్యమత ప్రచారాలు కూడా చేసి తిరుమల ప్రతిష్టను దిగజార్చటం జరిగిందని తెలిపారు. గతంలో తక్కువ ధర ఉన్న కర్ణాటక నెయ్యి వల్లనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్వామి భక్తుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది అన్నారు. కమిషన్ల కోసం, వారి స్వలాభల కోసం ఎప్పటినుంచో సప్లై చేస్తున్న నందిని కంపెనీ కి చెందిన నెయ్యి ను ఆపివేసి తక్కువ ధరకు వస్తున్న నెయ్యిను కొనుగోలు చేయటం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా హిందువులు తిరుమల లడ్డు లో మార్పు జరిగింది అని భావించిన ఏ రోజు కూడా విచారణ చేయలేదని అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, లడ్డు ప్రసాదంలో తప్పు చేసిన వారిని శిక్షించకపోతే మరొకరు ఇలాంటి పనులకు శ్రీకారం చుడతారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## త్వరలో మహిళలకు ఉచిత బస్,గ్యాస్ సిలిండర్లు

### - మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి...





**బ్రహ్మంగారిమఠం:, శాసనసభ, సెప్టెంబర్ 28** : మహిళలకు అతి త్వరలో ఉచిత బస్సు అలాగే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలోని మల్లేపల్లి,ముదుమాల గ్రామాలలో గురువారం "ఇది మంచి ప్రభుత్వ" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నాడని ఆయన చెప్పారు. అనంతరం వెంగమునిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం మరియు గ్రామాల అభివృద్ధి కోసం ఒక ప్రణాళికను రూపొందించి దాని ప్రకారం అభివృద్ధి చేస్తుందన్నారు. సమావేశంలో మండల టిడిపి మాజీ అధ్యక్షుడు పోలిరెడ్డి,మల్లేపల్లి సర్పంచ్ భర్త నారాయణ, మండల నాయకులు వెల్లటూరు సాంబశివరెడ్డి,పూజ శివయ్య యాదవ్,మేకల సుధాకర్ యాదవ్, నాగయ్య,పోతులూరయ్య అధికారులు ఏపీవో హరికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రమణ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. ముదుమాల పంచాయితీ సర్పంచ్ భర్త మునిరెడ్డి,మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాగయ్య, దారం బాలయ్య,మాజీ ఎంపీటీసీ రమేష్, గ్రామపంచాయతీ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత చంద్రబాబుదే

### - చమర్తి జగన్ మోహన్ రాజు



**ఒంటిమిట్ట ,శాసనసభ, సెప్టెంబర్ 28** : నేడు రాజంపేట నియోజకవర్గం,ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్ర స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అరాచకం, విధ్వంసం రాజ్యమేలాయని అన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు దూసుకెళుతోందన్నారు. ఆరు నెలల్లో "సూపర్ సిక్స్" పథకాలన్నీ అమలు చేస్తామని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. వాలంటీర్ల వ్యవస్థతో పని లేకుండానే పెన్షన్లు విజయవంతంగా అందించామన్నారు రాబోయే ఐదు సంవత్సరాల లోపల 20 లక్షల ఉద్యోగాలు అందించే దిశగా ఇండియా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. రోజుల ప్రభుత్వ పాలన,సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని ఆయన నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ రాష్ట్ర కల్లుగీత కార్మిక డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,అడ్వకేట్ రామదాసు, ఒంటిమిట్ట యువ నాయకులు హరినాథ్ రెడ్డి,ఒంటిమిట్ట శివారెడ్డి,మోదుగుల నరసింహులు, ఈశ్వరయ్య,డాక్టర్ శివ, గురయ్యా బాల మునియ భాకరాపేట సర్పంచ్ ప్రతాప్,బొడ్డే రమణా నాయుడు, చౌడయ్య,శరత్ రెడ్డి,కృష్ణారెడ్డి, మౌలాలి,సుంకేసుల చౌడయ్య, శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వేరుశెనగ రైతులను ఆదుకోవాలి...సిపిఎం



**సంబేపల్లి , శాసనసభ, సెప్టెంబర్ 28** : అన్నమయ్య జిల్లావ్యాప్తంగా ఎండిపోయిన వేరుశెనగ రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ అన్నమయ్య జిల్లా కమిటీ తరుపున జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం సంబేపల్లి మండలం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముద్దినేనివాండ్ల పల్లి, రెడ్డివారిపల్లి మోటకట్ల,శెట్టిపల్లి దేవపట్ల గ్రామాలలో స్వయంగా పర్యటించి ఎండిపోయిన వేరుశెనగ పంటలను పరిశీలించారు. రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో వరదలతో రైతాంగం నష్టపోతే అన్నమయ్య జిల్లాలో 70% వేరుశెనగ రైతులు వర్షాలు లేక చేతికివచ్చే దశలో కాయలు లేకుండా పంట ఎండిపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుజల్లులకు గడ్డి మేత కూడా కుళ్ళిపోయే స్థితిలో ఉందన్నారు కావున సత్వరం ఉన్నత స్థాయి వ్యవసాయ అధికారులు ప్రతి ఒక గ్రామ స్థాయి వ్యవసాయ అధికారిని కదిలించి ఎండిపోయిన,ఎండిపోతున్న వేరుశెనగ పంట వివరాలను ప్రభుత్వానికి అందజేయాలనీ కోరారు. ఈ పరిస్థితి కి పూర్తి స్థాయి కరువుఅని వెంటనే కరువు సాయం తీసుకురావడానికి పాలకులు కృషి చేసే వరకు రైతులు తరుపున సిపిఎం పార్టీ ఉద్యమాలు చేస్తుం దన్నారు. ఎండిపోయిన ప్రతి వేరుశెనగ రైతుకు హెక్టా ర్ కు 50 వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లిస్తే తప్ప అప్పుల ఊబి నుండి రైతులు బయటపడలేనట్లు రైతులు తమ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. కరువు సాయం మరియు పంట నష్ట పరిహారం రైతాంగానికి అందేదాకా ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు నాయకులు యస్. రామచంద్ర రైతులు రవికుమార్ రమణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు పంచాయితీ కార్యదర్శికి పదోన్నతి

### పరిపాలన అధికారిగా గోసుల వీరారెడ్డి



**దువ్వూరు , శాసనసభ, సెప్టెంబర్ 28** : దువ్వూరు మండల పరిపాలనాధికారిగా గోసుల వీరారెడ్డి నియమితులయ్యారు. దువ్వూరు గ్రామపంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి, గ్రేట్ వన్ గా పని చేయుచున్న గోసుల వీరారెడ్డి పదోన్నతి పొంది పరిపాలన అధికారిగా నియమితులయ్యారు. పరిపాలన అధికారిగా పదోన్నతి ఇస్తూ మండల పరిషత్ కార్యాలయమునకు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ప్రస్తుతం పని చేస్తున్న నాగేంద్రబాబు మైదుకూరుకు బదిలీ అయ్యారు.

## వరిలో అధిక దిగుబడులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం





**కలసపాడు , శాసనసభ, సెప్టెంబర్ 28** :మండలంలోని సింగరాయపల్లి, మహానంది పల్లి గ్రామాల్లో వరి ,మినుము పంటల యాజమాన్యం, తగు సూచనలు, సలహాలు అందించి పంట దిగుబడి పెంచేందుకు మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య వరిలో సుడిదోమ నివారణ , పిచికారి చేయవలసిన క్రిమి సంహారక మందుల వివరాలు, రైతు లు పాటించవలసిన కాలిబాట లు ,యాజమాన్య పద్ధతులను రైతులకు ఏవో వివరించారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో.గ్రామ వ్యవసాయ సహాయకులు కే ముని కుమారి ,అశోక్ కుమార్, పశుసంవర్ధక సహాయకులు, మరియు ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు పట్టాల పై వ్యక్తి మృతి



**యర్రగుంట్ల , శాసనసభ, సెప్టెంబర్ 28** : యర్రగుంట్ల రైల్వే స్టేషన్ లో రైలు కింద పడి వ్యక్తి మృతి. మృతుడు రాజా గోపాల్ రెడ్డి (35) గా గుర్తింపు. మృతుడు ఎర్రగుంట్ల శ్రీరాముల పేట లో వాసి. మృతుడు ఓ ప్రయివేట్ ఫైనాన్స్ కంపెనీ లో పని చేస్తున్నట్టు సమాచారం. మృతి కి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## అనుమతి లేని నీటి కుళాయిల తొలగింపు.



**బద్వేలు, , శాసనసభ, సెప్టెంబర్ 28** : బద్వేలు పురపాలక పరిధిలో గల ఐలమ్మ కాలనీలో అనుమతి లేకుండా కుళాయి కనెక్షన్ తీసుకుని సిమెంట్ బ్రిక్స్ తయారీకి మున్సిపల్ నీరు వాడుతున్నట్లు కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి దృష్టికి వచ్చినందునా వెంటనే కుళాయి కనెక్షన్ తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను అధికారులను ఆదేశించారు. కమీషనర్ ఆదేశాలమునిసిపల్ ఇంచార్జి సహాయక ఇంజనీర్ పి.మహేష్ మరియు ఇంజనీరింగ్ సిబ్బంది కుళాయి కనెక్షన్ తొలగించడం జరిగింది. ఈసందర్భంగా కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘంలో అనుమతులు లేకుండా కుళాయి కనెక్షన్ లు తీసుకున్నట్లయితే కనెక్షన్ తొలగించడంతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. అనుమతులు లేని కుళాయిలు వున్నట్లయితే వెంటనే సచివాలయం లో గాని పురపాలక కార్యాలయం నందు గాని సంప్రదించి అనుమతులు తీసుకోవాలని తెలిపారు .

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - మండల కన్వీనర్ గణేష్



**అమరాపురం , శాసనసభ, సెప్టెంబర్ 28** : అమరాపురం మండలం తమడేపల్లి గ్రామ పంచాయతీలో 26.09.2024 తారీకు గురు వారం జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి మడకశిర శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, హాజరవుతున్నారు. అలాగే మద్దనకుంట గ్రామం లో చెట్లు నాటే కార్యక్రమం లో కూడా పాల్గొంటారని.తెలిపారు కావున మండలంలో ఉన్న టిడిపి జనసేన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరుకుంటున్నా ను అమరాపురం టీడీపీ కార్యాలయం.

## గృహ నిర్మాణం పై సమావేశం



**బద్వేలు , శాసనసభ, సెప్టెంబర్ 28** :స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణం వ్యవస్థపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించారు. వారు వారి అభిప్రాయాల ను అడిగి తెలుసుకున్నారు. నిలిచిపోయిన గృహ నిర్మాణ వ్యవస్థను వేగవంతం చేసేందుకు కార్యాచరణ చర్చించారు. కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి అధికారి అందుకు సంబంధించిన పూర్తి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని గతంలో పలుమార్లు తెలిపామన్నారు. అయితే అందుకు భిన్నంగా ఏ అధికారి నివేదికలతో హాజరు కాకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక ముందైనా సమావేశానికి హాజరయ్యేటప్పు డు ప్రతి అధికారి పూర్తి నివేదికలతో



హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి పలు అంశాలపై ప్రశ్నించారు. ఆయన అడిగిన ఏ విషయానికి సరైన సమాధానం లభించలేదు. వెంటనే పూర్తి వివరాలను తమ దృష్టికి తేవాలని కోరారు. నూతనంగా బాధ్యతలను స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పలు అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 సెప్టెంబర్ - 2024

## లలిత ఎలక్ట్రికల్ షాపులో దొంగతనం




**కంభం , శాసనసభ, సెప్టెంబర్ 28 :** ప్రకాశం జిల్లా కంభంలో లలిత ఏజెన్సీ ఎలక్ట్రికల్ షాప్ లో దొంగలు బీభత్సం సృష్టించారు. షాప్ యజమాని బల వెంకటారెడ్డి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలాన్ని చేరుతున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీంను రంగంలోకి దించి వేలిముద్రలు సేకరించారు. ఈ చోరీ ఘటనలో లక్ష రూపాయల నగదుతో పాటు, షాప్ లో విలువైన ఎలక్ట్రికల్ సామాన్లు చోరీకి గురయ్యాయని యజమాని తెలిపాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కంభం నూతన ఎంపీడీవోగా వీరభద్రా చారి బాధ్యతలు



**కంభం , శాసనసభ, సెప్టెంబర్ 28 :** ప్రకాశం జిల్లా కంభం మండలం నూతన ఎంపీడీవో గా వీరభద్రాచారి ఈరోజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా నూతన ఎంపీడీవో గా భద్రాచారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని సమస్యలను అందరి సహకారంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.



**జమ్మలమడుగు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** కడప ప్రెస్ క్లబ్ లో సీతారాం ఏచూరి గారి సంతాప సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న Ex.ఎంఎల్టీ M.A గఫూర్ గారు రాజకీయ,ప్రముఖులు, శ్రేయోభిలాషులు ఆయన చిత్ర పటానికి నివాలర్పిస్తూన్న జమ్మలమడుగు సిపిఎం పార్టీ నాయకులు

## మూసీ నది సాక్షిగా లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామన్న కేటీఆర్

లక్షల నిర్మాణాలు మావి అయితే... లక్షల కూల్చివేతలు మీవని ధ్వజమెత్తారు. మూసీ నది సాక్షిగా మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవేనని ఫోటోలను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ విష ప్రచారాలు, అబద్ధాలు చెబుతున్నారనడానికి ఇది మరో సాక్ష్యమన్నారు. తాము డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టలేదని మభ్యపెట్టారని, మరి లక్ష ఇళు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు.కాంగ్రెస్ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన ఇళ్ల లెక్కలు చూసి మతిపోతోందా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిజం... ఆయన హామీలు నిజం... ఆయన మాట నిజమని తెలిసి మింగుడు పడటం లేదా? అన్నారు.మీ జూటా మాటలు, కుట్రలకు... మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఈరోజు కేసీఆర్ గారి నిర్మాణాలే దిక్కయ్యాయన్నారు. కేసీఆర్ లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు నిజం... కేటాయింపులు నిజమే అన్నారు. మీ నాలుకలు తాటి మట్టలు కాకుంటే మరోసారి అబద్ధాలు మాట్లాడవద్దని హితవు పలికారు.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము (సెప్టెంబరు 28) హైదరాబాద్ రానున్నారు. నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.రాష్ట్రపతి రాక నేపథ్యంలో నేడు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఈ మేరకు అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ వెల్లడించారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలీ, కారానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాల్స్‌ను పరిశీలించారు.

## గ్రేటర్ పరిధిలో ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు అతికించవద్దు: అమ్రపాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇక నుంచి ఎలాంటి పోస్టర్లు అతికించవద్దని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఆమ్రపాలి వెల్లడించారు. ఎలాంటి బ్యానర్లు కట్టవద్దని, పోస్టర్లు అంటించవద్దని ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఆమె మాట్లాడుతూ... కటౌట్లు, వాల్ పోస్టర్లు, వాల్ పెయింట్లపై సీరియస్‌గా వ్యవహరించాలని సర్క్యులర్ జారీ చేశామన్నారు.సినిమాలకు సంబంధించిన పోస్టర్లు కూడా అతికించవద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు అతికిస్తే మాత్రం జరిమానా విధిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఇందులో దళితులను ఎందుకు లాగుతావ్ జగన్!:

నువ్వు తిరుమల గుడికి వెళ్లకుండా, ఇందులోకి దళితులను ఎందుకు లాగుతున్నావని జగన్ ను సూటిగా ప్రశ్నించారు. "దళితులను తిరుమల ఆలయంలోకి రానివ్వబోమని ఎవరు చెప్పారు? దళితులను ఆలయంలోకి అనుమతించడంలేదా? తిరుమల ఆలయానికి వెళ్లకుండా, కావాలనే ఇలా బురద చల్లుతున్నావు. ఈ విధంగా చేయడం ఇతడికి బాగా అలవాటైంది. ఇతనికి రాజకీయాల్లో విశ్వసనీయత లేదు. తిరుమల వెళ్లడం అతడికి ఇష్టం లేదు... వెళితే సంతకం పెట్టాలి... సంతకం పెట్టడం ఇష్టం లేదు... సంతకం పెట్టకుండా దౌర్జన్యం చేయాలి... కానీ ఇప్పుడు దౌర్జన్యం చేసే వీల్లేదు... కాబట్టి తిరుమల వెళ్లడం, వెళ్లకపోవడం అనేది మీ సమస్య. ఇందులోకి దళితులను ఎందుకు లాగుతున్నారు?" అని చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. "అతడు చెప్పేవన్నీ అబద్ధాలే. జిల్లాలో పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉంది. ఎమ్మెల్యేలకు నోటీసులు ఇస్తే తనకు నోటీసులు ఇచ్చాడని చెబుతున్నాడు. నిన్ను తిరుమల వెళ్లవద్దని నోటీసులు ఇచ్చారా? నిన్ను వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లనివ్వబోమని ఎవరన్నా వచ్చి చెప్పారా? వీళ్లు ఇలాగే అబద్ధాలు చెబుతున్నప్పుడు మేం ఖండించకపోతే, వీళ్లు చెప్పే అబద్ధాలనే నిజం అనుకుంటారు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## జగన్ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలవల్లే వైసీపీని వీడాను బాలినేని



**ఒంగోలు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి.. వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. జగన్ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలవల్లే వైసీపీని వీడానని బాలినేని తెలిపారు.తనలాంటి సీనియర్లను జగన్ అస్సలు పట్టించుకునేవారు కాదని అన్నారు. జనసేన అధినేత ఏం చెప్తే అది చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు బాలినేని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో జనసేనను ప్రజల్లోకి తీసుకెళతామని బాలినేని వెల్లడించారు. తాను వైసీపీలో ఉన్నా కూడా పవన్ తన గురించి మంచిగా చెప్పేవారని బాలినేని గుర్తు చేసుకున్నారు. తన మీద పవన్‌కు ఉన్న నమ్మకానికి ధన్యవాదాలని బాలినేని తెలిపారు. తన చేరిక ద్వారా కూటమిలో విభేదాలు వస్తాయని జరిగే ప్రచారంలో వాస్తవం లేదన్న బాలినేని...తమ అధినేత ఏది చెబితే అదే చేస్తానన్నారు. కూటమిలోని ఇతర పార్టీల నేతలను కలుపుకుని వెళతామన్నారు. కొన్ని అసత్య ప్రచారాలు, చిన్న వివాదాలు సర్దుకుంటాయని బాలినేని వెల్లడించారు. ప్రకాశం జిల్లాలో జనసేనను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు.

**జగన్‌వి ఏకపక్ష నిర్ణయాలే**

తాను వైయస్సార్‌కు వీరాభిమానని తెలిపిన బాలినేని.. ఆయన అడుగుజాడల్లో పని చేశానన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏక పక్ష నిర్ణయాలు తమ మనసుకు కష్టం కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదన్నారు. విలువ, గౌరవం ముఖ్యమని తేల్చి చెప్పారు. రెండోసారి మంత్రి వర్గ విస్తరణలో అందరనీ మారుస్తామని చెప్పిన జగన్.తమ లాంటి కొంతమందిని మార్చి మమ్మల్ని అవమానించారని బాలినేని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చర్యలు చాలా సందర్భాలలో తనను బాధించాయన్న ఆయన.. తమ అధినేత పవన్ కల్యాణ్ అడుగు జాడల్లో నడుస్తానని తెలిపారు.

**సేవ చేసేందుకే..**

మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సైతం జనసేన పార్టీలో చేరారు. పార్టీకి, ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటానని చెప్పారు. కూటమి పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతానని చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండా తాను జనసేనలో చేరానని సామినేని తెలిపారు. తనకు రాజకీయాలు కొత్తేమీ కాదని.. అందరితో కలిసి వెళతానని చెప్పారు.

## అరుదైనజన్యు వ్యాధితో... అన్నదమ్ముల నరకయాతన, ఆధునిక వైద్యం కోసం ఎదురుచూపులు


గోవిందయ్య, వెంకటేశ్వర్లు

**ఎర్రగొండపాలెం , శాసనసభ, సెప్టెంబర్ 28 :** యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచెరువు మండలం పిడికిటివారి పల్లి గ్రామానికి చెందిన పిడికిటి ఆదెయ్య, వెంకటమ్మల ద్వితీయ, తృతీయ కుమారు లైన వెంకటేశ్వర్లు, గోవిందయ్యలు స్పైనో సెరిబెల్లర్ అటాక్సియా అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్నారు. రోజురోజుకూ మృత్యుముఖానికి చేరువవుతున్నారు. అన్న దమ్ములు ఇద్దరికీ 14 సంవత్సరాల వయ సులో ఈ వ్యాధి సోకడం గమనార్హం. మేన రికపు వివాహం వల్ల ఈ వ్యాధి సంక్రమిం చిందని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి సోకిన వారికి మెదడు, అవయవాల మధ్యనియంత్రణ లోపిస్తుంది. దీని వల్ల నడకలో రోజురోజుకూ సమన్వయం కోల్పోవడం, చేతు లు పట్టు కోల్పోవడం, మాటలు తడబడటం జరుగుతుంది. రోజులు గడిచేకొద్దీ ఈ సమ స్యలు మరింత తీవ్రమై మంచానికే పరిమిత మయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం అన్నదమ్ముల ఇద్దరిలో వెంకటేశ్వర్లు మంచానికే పరిమితమ య్యాడు. వీరి పెద్ద సోదరుడు అయిన పెద్ద వెంక టేశ్వర్లుకు కూడా ఈ వ్యాధి సోకే 30 సంవత్సరాల వయసులో మరణిం చాడు. డిగ్రీ, టిటిసి చదివి డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలనే కాంక్షలు ఉన్న గోవిందయ్య వ్యాధి తీవ్రత పెరగడంతో ఇంటికే పరిమితమయ్యాడు. పలు ఆసుపత్రులకు వెళ్లినా చికిత్స లేదని చెప్పడంతో తీవ్ర నిరాశతో ఇంటికే పరిమితమయ్యాడు. ఈ కుటుంబం ఆధునిక వైద్య చికిత్స సహాయం కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటోంది.

## నిరుపేద బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్ర జెండా బాట నడవాల్సిందే...

### బికేయంయు ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణ



**రైల్వేకోడూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పందు గోలమణి ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో ఎం జైరామయ్య మరియు 60 మంది కార్యకర్తలు చేరడం జరిగినది. తోపు క్రిష్టప్ప వీరందరికీ కందువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో బడా నాయకులు పెత్తందారులు భూ భకాసురులు రోజు రోజుకు పెరిగిపోతున్నారని వీరి ఆగడాలు అరికట్టాలంటే ఎర్రజెండా చేతపట్టి ఉద్యమ బాట పట్టాల్సిందేనని ఆయన అన్నారు, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే, ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రెవెన్యూ అధికారులు, రాజకీ నాయకులు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా లేరని, తిరుమల లడ్డుతోనో, గత ప్రభుత్వంపై ఆరోపణలతోనూ కాలయాపన చేస్తూ నిరుపేద, బడుగు , బలహీన వర్గాల వారి సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారని ఆయన అన్నారు, ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోలోని పెన్షన్ తప్ప మిగతా ఐదు వాగ్దానాలు అమలుపరిచే ఉద్దేశ్యం లేదని, మాది మంచి ప్రభుత్వం అని ఊదర గొట్టడం తప్ప పేదల సమస్యలు పట్టించుకొనే సోయ లేదని, ఇందుకు కూటమి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు . ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు టీవీలకు, పేపర్లకే పరిమితం అయ్యారని ఆయన మండిపడ్డారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టి పరిపాలన బాట పట్టకపోతే ఉద్యమాలతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పోకూరు మురళి, సిపిఐ మండల కార్యదర్శి దాన రాజశేఖర్,హాజమాబి, తిప్పన ప్రసాద్, రేవూరి కిష్టయ్య, మొగిలి వినయ్, నరసయ్య, ఓబులవారిపల్లి మండల నాయకులు రమణయ్య, వెంకటేశు, సుబ్బరాయుడు, వెంకటరమణ, పెనగలూరు మండల నాయకులు జయరామయ్య, పుల్లంపేట మండల నాయకులు లక్ష్మయ్య, హరి లక్ష్మీదేవి, సుబ్బలక్ష్మమ్మ, రవణమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## సుమారు 12గంటల నుంచి ఈడీ సోదాలు లగ్జరీ వాచ్‌ల కొనుగోలు వ్యవహారం

దీనిపై ఇటీవల చెన్నై కస్టమ్స్ అధికారులు హైదరాబాద్, ఖమ్మంలో సోదాలు చేసింది. ఈ వ్యవహారంపై మరో కేసు నమోదు చేసిన ఈడీ దర్యాప్తు చేస్తోంది.మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా నగరంలో మొత్తం 5 చోట్ల ఉదయం నుంచి సోదాలు చేపట్టింది. ఉదయం 5గంటల నుంచి మంత్రి పొంగులేటి నివాసం, అతని ఫామ్‌హౌస్, జూబ్లీహిల్స్‌లోని కుమార్తె నివాసం, కార్యాలయాలు సహా మొత్తం 5 చోట్ల ఏక కాలంలో ఈడీ సోదాలు చేస్తోంది. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది భద్రతతో సోదాలు కొనసాగుతున్నాయి.సోదాలపై కాంగ్రెస్ విమర్శలు : మరోవైపు ఈడీ సోదాలపై కాంగ్రెస్ మండిపడింది. బీజేపీ చేస్తున్న కుట్రలో భాగంగానే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఈడీ దాడులు చేస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులను భయపెట్టడానికి, మానసిక స్థైర్యాన్ని దెబ్బ కొట్టడానికి చేస్తున్న కుట్రని ఆయన విమర్శించారు. సోనియా గాంధీని, రాహుల్ గాంధీని కూడా భయపెట్టడానికి నిరంతరం ఈడీ దాడులు చేస్తున్నారని తెలిపారు.కర్ణాటకలో డీకే శివకుమార్‌పై కూడా దాడి జరిగిందని తెలిపారు. దీని వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమి లేదని, బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఎలాంటి చెడ్డ పేరు లేకుండా మంచి వ్యాపారవేత్తగా పేరున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై దాడులను తీవ్రంగా ఖండించారు. అన్ని రాష్ట్రాలలో ఆర్థికంగా బలపడిన కాంగ్రెస్ నాయకులు, ప్రతిపక్ష నాయకులపై దాడులు జరుగుతున్నాయని, ఇది బీజేపీ మార్క్ రాజకీయానికి పరాకాష్ట అని విమర్శించారు.

## దీపావళి లక్ష్మీపూజకు ముహూర్తం ఇదే సూర్యగ్రహణంతో ఈ రాశుల వారు జాగ్రత్త!!



**జమ్మలమడుగు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** హిందువులు అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగలలో ముఖ్యమైన పండుగ దీపావళి పండుగ. ఇక దీపావళి పండుగకు సమయం దగ్గర వడుతున్న కొద్దీ అనేక విషయాలను వండుగ గురించి – తెలుసుకుంటున్నాం. దీపావళి పండుగ సందర్భంగా ఇంటిని అందంగా అలంకరించుకోవడం, దీపాలు వెలిగించడం, కొత్త బట్టలు ధరించి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా గడపడం, సంపదకు, శ్రేయస్సుకు, ఆరోగ్యానికి, ఆనందానికి మూలకారణమైన లక్ష్మీదేవికి విశేషంగా పూజలు చేయడం ప్రతి సంవత్సరం ఆనవాయితీ. ఇక ఈ సంవత్సరం కూడా దీపావళి – జరుపుకోవడానికి అందరూ రెడీ అవుతున్నారు. అయితే ఈ సంవత్సరం దీపావళి పండుగను 25వ తేదీన కాకుండా 24వ తేదీన జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు. ఇక అందుకు కారణం లేకపోలేదు. అక్టోబరు 25వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నుండి సాయంత్రం ఆరు గంటల ముప్పై రెండు నిమిషాల వరకు సూర్య గ్రహణం వస్తుందని, అందుకే దీపావళి పండుగను గ్రహణం కారణంగా 24 వ తేదీన నిర్వహించుకోవాలని చెబుతున్నారు. చాలామంది అక్టోబర్ 24వ తేదీన పండుగ జరుపుకోవాలా? లేక అక్టోబర్ 25వ తేదీన పండుగ జరుపుకోవాలా? అన్న సందిగ్ధంలో ఉన్నారు. ఇక అటువంటి పండుగను, లక్ష్మి పూజను అక్టోబర్ 24వ తేదీన జరుపుకోవడమే మంచిదని పండితులు చెబుతున్నారు. దీపావళి పండుగ నాడు లక్ష్మీ పూజ చేసుకోవడానికి సమయాన్ని ముహూర్తాన్ని కూడా పండితులు సూచిస్తున్నారు. దీపావళి పండుగ ఈ సంవత్సరం అక్టోబర్ 24 సోమవారం నాడు వస్తుంది. సాయంత్రం 5.39 గంటలకు లక్ష్మీపూజ ప్రారంభమవుతుంది. సాయంత్రం 6.51 గంటలకు లక్ష్మీపూజ ముగుస్తుంది. అక్టోబర్ 25న అమావాస్య, సూర్య గ్రహణం. జాగ్రత్త అవసరం ఇక ఈ సారి అక్టోబర్ 25వ తేదీన అమావాస్య, సూర్యగ్రహణం రెండు ఒకటేసారి వస్తున్న క్రమంలో గ్రహణ నియమాలను కూడా పాటించాలని సూచిస్తున్నారు. గ్రహణం సమయంలో ఎవరు భోజనం చేయకూడదని, గ్రహణం ప్రారంభమయ్యే లోపుగా పూర్తి అయ్యేలా భోజనం ప్లాన్ చూసుకోవాలని చెబుతున్నారు. నిత్యావసర వస్తువులపై దర్భలు ఉంచాలని సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో ధ్యానం, జపం వంటివి చేయాలనుకునేవారు ప్రారంభ సమయంలో పట్టు స్నానం, గ్రహణం విడిచిన సమయంలో విడుపు స్నానం చేయాలని చెబుతున్నారు. గ్రహణం ముగిసిన తర్వాత గృహ శుద్ధి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇక స్వాతి నక్షత్రం ఉన్న వారు, తులారాశి వారు గ్రహణాన్ని చూడకూడదని చెబుతున్నారు. గ్రహణం వల్ల కలిగే దోషాలను నివారించుకోవడం కోసం మరుసటిరోజు శివాలయ దర్శనం చేసుకోవాలని, అభిషేకం చేసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా తులా రాశి, కర్కాటక రాశి, మీన రాశి, వృశ్చిక రాశి వారు సూర్య గ్రహణం తర్వాత పరిహారాలు చేసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

## మూడోరోజూ ఉద్రిక్త పరిస్థితుల మధ్య మూసీ నది ప్రక్షాళన - పలు చోట్ల సర్వేకు అడ్డంకులు

హైదరాబాద్ మూసీ నది ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన సర్వే స్వల్ప ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని మూసీ నది గర్భంలో ఉన్న నిర్మాణాలు, నివాసాలను తొలగించేందుకు మూడోరోజు ఆయా జిల్లాల రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగించారు. నది గర్భంలో ఉన్న నిర్వాసితులకు నచ్చజెబుతూ మార్కింగ్ వేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో చైతన్యపురి డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్, న్యూమారుతీ నగర్‌లో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అధికారులు ఇంటికి మార్క్ వేయడానికి రాగా ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు.సర్వే చేసేందుకు వచ్చిన అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కింగ్ చేయకుండా అడ్డుకున్నారు. నదికి సమీపంలోని నివాసాల వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి మద్దతుగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అక్కడికి చేరుకొని రోడ్డుపై బైఠాయించి సీఎంపై మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.డీసీఎంలను అడ్డుకున్న మహిళలు : సాయిబాబా కాలనీలో రెవెన్యూ అధికారులు నిర్వాసితులను ఖాళీ చేయించేందుకు డీసీఎంలను తీసుకురాగా స్థానిక బీజేపీ నాయకులు, మహిళలు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. స్థానికుల్లో కొంతమంది డీసీఎంలను ధ్వంసం చేసేందుకు యత్నించగా డ్రైవర్లు అక్కడి నుంచి వాహనాలను బయటికి తీసుకెళ్లారు. రెవెన్యూ అధికారులపై కూడా స్థానికులు ఎదురుదాడికి దిగడంతో పోలీసులు జోక్యం చేసుకొని అధికారులను అక్కడి నుంచి పంపించారు.బహదూర్‌పురా, లంగర్‌హౌస్‌లోనూ పెద్ద సంఖ్యలో మూసీ నది వాసులు ఆందోళనకు దిగారు. లంగర్‌హౌస్‌లో ఫిల్లర్ నెంబర్ 102 వద్ద ఆస్రంనగర్ కాలనీకి చెందిన సుమారు 100 మందికి పైగా రహదారిపై బైఠాయించడంతో రాజేంద్రనగర్ నుంచి మెహదీపట్నం వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తమ నివాసాలు అన్యాయంగా కూల్చివేస్తున్నారని, ప్రభుత్వం తమ నిర్ణయం పట్ల పునరాలోచన చేయాలంటూ నినాదాలు చేశారు. పోలీసులు కూడా వారిని అదుపు చేయలేకపోయారు.కాసేపటికి కాలనీవాసులే ఆందోళన విరమించడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన నిర్వాసితులు :బహదూర్‌పురా నియోజకవర్గం కిషన్ బాగ్, అసద్ బాబా నగర్, నంది ముసలైగూడాలోని స్థానికులు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. బహదూర్ పురా ఎక్స్ రోడ్ వద్ద ఆందోళనకు దిగి నినాదాలు చేశారు.

## డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ - ఖరగ్‌పూర్‌లో ఇద్దరు దొంగల అరెస్ట్

రాష్ట్ర డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మల్లు ఇంట్లో చోరీ జరిగింది. బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో చోరీకి పాల్పడిన దుండగులు పలు వస్తువులు ఎత్తికెళ్లినట్లు తెలిసింది. ఈ చోరీ కేసులో పశ్చిమ్‌బెంగాల్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వెల్లడించారు.తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కేసులో పశ్చిమ్‌బెంగాల్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వెల్లడించారు. ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసుల తనిఖీలు నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్‌ను విచారించారు.డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ వీరిద్దరూ భట్టి విక్రమార్క విదేశీ పర్యటనలో ఉండగా ఆయన ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులుగా గుర్తించారు. వారి నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బిహార్‌కు చెందిన వారని ఎస్పీ వెల్లడించారు. దీనిపై తెలంగాణ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

## భాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్



**రాజంపేట , శాసనసభ, సెప్టెంబర్ 28 :** రాజంపేట మున్సిపల్ కమిషనర్ గా బీ.నాగేశ్వర్ రావు భాద్యతలు చేపట్టారు. నాగేశ్వర్ రావు నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ పై వచ్చారు. గతంలో ఇక్కడ రెగ్యులర్ కమీషనర్ గా పనిచేసిన రాంబాబు మెడికల్ లీవులో వెళ్లారు. అయితే రాష్ట్రంలో మున్సిపల్ కమీషనర్ బదిలీల్లో భాగంగా రాంబాబును మున్సిపల్ పరిపాలన విభాగంలో రిపోర్ట్ చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వుల్లో పొందుపరిచింది.

## వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ , శాసనసభ, సెప్టెంబర్ 28 :** కంటోన్మెంట్ మాడ్ఫోర్ట్ దోభీఘాట్ వద్ద రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత,బోర్డ్ మాజీ సభ్యులు పాండు యాదవ్, మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర రెడ్డి,మాజీ తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ ముఖ్య అతిధిగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రాజుపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం



**కలసపాడు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** సంక్షోభంలోనూ వంద రోజులలో ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం మనకూటమి ప్రభుత్వం అని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పామూరు బాల్ రెడ్డి అన్నారు .మండలంలోని రాజుపాలెం గ్రామ పంచాయతీలో గురువారం పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్నినిర్వహించారు .ఈ సందర్భంగా బాలిరెడ్డి మాట్లాడుతూ తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో రాజకీయ గురువు కీ.శే మాజీమంత్రి వర్యులు బిజివేముల వీరారెడ్డి అని తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని తెలిపారు. బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పూర్వ వైభవం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శివరాం రెడ్డి, నారాయణరెడ్డి, చిన్న పుల్లారెడ్డి ,సచివాలయ సిబ్బంది ,తదితరు లు పాల్గొన్నారు.

## ధీరవనిత చాకలి ఐలమ్మ : జంపన ప్రతాప్

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ , శాసనసభ, సెప్టెంబర్ 28 :** దొరల భూస్వామ్య వ్యవస్థ మీద తిరుగుబాటు చేసి భూపోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు.న్యూ బోయినపల్లి ఏడుగుళ్ళ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి,అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు..

## 'పర్యాటక దినోత్సవ సందర్భంగా స్పెషల్ బస్సులు'



**జమ్మలమడుగు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** ప్రపంచ పర్యాటక దినోత్సవం, గండికోట ఉత్సవాలు పురస్కరించు కొని ఏపీఎస్ఆర్టీసీ కడప జిల్లాలో ప్రత్యేక బస్సులు నడుపుతారని జమ్మలమడుగు డిపో మేనేజర్ పివి ప్రవీణ్ ప్రకటనలో తెలిపారు. కడప నుంచి ఉదయం 9. గంటలకు, మధ్యాహ్నం 12.గంటలకు గండికోటకు స్పెషల్ సర్వీసులు నడుస్తాయన్నారు. తిరుగు ప్రయాణం రాత్రి 7:30 గం:నిలకు జమ్మలమడుగు నుంచి గండికోటకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతి గంటకు బస్సు సౌకర్యం ఉందన్నారు.

## వీఆర్ఏ సంఘంరాష్ట్ర నేతకు తాహాశీల్దార్ సన్మానం



**బద్వేల్ , శాసనసభ, సెప్టెంబర్ 28 :** ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైన బద్వేల్ మండలం చెన్నంపల్లి వీఆర్ఏ గుర్రాల హరికృష్ణ రాయల్ ను స్థానిక బద్వేల్ మండలం తాహాశీల్దార్ ఉదయభాస్కర్ రాజు అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతం నుండి అసోసియేషన్ రాష్ట్ర నేతగా ఎదగటం ఎంతో అభినందనీయమని భవిష్యత్తులో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను సాధించుకునేందుకు అనువుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాశీల్దార్ శ్రీనివాసులు తో పాటు ఆఫీసు సిబ్బంది తోటి వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## నూతన సి ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు




**కంభం,, శాసనసభ, సెప్టెంబర్ 28 :** కంభం నూతన సి.ఐ గా బాధ్యతలు చేపట్టిన కె.మల్లికార్జున ను గురువారం కంభం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు,కంభం సర్కిల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పులామాలతో, శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, సి.ఐ కె.మల్లికార్జున కాసేపు అసోసియేషన్ సభ్యులతో వ్యాపార పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో ది క్లాత్ అండ్ రెడీమేడ్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏల్చూరి. సుబ్రహ్మణ్యం సెక్రటరీ షేక్.షేక్షావలి ట్రెజరర్ పబ్బతి. శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షుడు. బొగ్గారపు. రమణ, బైసాని. రంగనాయకులు, సురేంద్ర, పడుచూరి.రవి ఐతా. కృష్ణ. పబ్బతి. కిషోర్,ఐతా. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చెట్ల పెంపకం ప్రారంభం - ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ




**అమరాపురం , శాసనసభ, సెప్టెంబర్ 28 :** అమరాపురం మండల పరిధిలోని మద్దనకుంట గ్రామం నందు జాతీయ ఉపాధి హామీ పథకం అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని మడకశిర శాసన సభ్యులు ఎమ్ ఎస్ రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండమల తిప్పేస్వామి, లు చెట్లునాటి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కలు పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి చెట్లకు నీళ్లు పోసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు ఏపీ డి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో భాస్కర్, ఏపీఓ జగదీష్, జేఈ జగదీష్ ,టి ఏ లు హనుమంతరాయ, మంజునాథ్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు రంగారెడ్డి,పాల్గొన్నారు.అదేవిధంగా మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రఘు యాదవ్ మాజీ ఎంపీటీసీ రవి ప్రకాష్, మాజీ సర్పంచ్ శకునప్ప, ఏంజెరప్ప,యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ ,శివ రుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి జయరామప్ప ,మారుతి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం అంబేడ్కర్ గురుకుల విద్యార్థుల విరాళం



**బ్రహ్మంగారిమఠం , శాసనసభ, సెప్టెంబర్ 28 :** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా విజయవాడ పరిసర ప్రాంతంలో జరిగిన వరద నష్టానికి గాను ఆ ప్రాంత వరద బాధితుల సహాయార్థం బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు మేము సైతం అంటూ ముందుకు వచ్చి వారు సేకరించిన పదివేల నూట ఇరవై రూపాయల విరాళాన్ని డిడి రూపంలో ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ నిధికి వైయస్సార్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి అథితి సింగ్ ఐఏఎస్ వారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఆంగ్లశాఖ అధ్యాపకులు హితయతుల్లా ఆధ్వర్యంలో విద్యార్థులతో అధ్యాపక బృందంతో కలిసి డిడిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ విద్యార్థులలో ఇలాంటి సేవా దృక్పథం అలవాడినందుకు సేవ చేయాలనే గుణం వారిలో వచ్చినందుకు విద్యార్థులను అభినందించడం జరిగింది విద్యార్థులకు అండదండలగా ఉన్న కళాశాల అధ్యాపకులు హితయతుల్లా ను వారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మనాభమూర్తి,సుబ్బరామయ్య అధ్యాపకులు బసిరెడ్డి, శ్రీనివాసులు,బొల్లు రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పార్ట్ టైం అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గురురత్నం, అశోక్, సుభాన్, విద్యార్థులు ధర్మతేజ, నాగేంద్ర, మనోహర్, జస్వంత్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పల్లెలో ఇది మంచి ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవ





**బద్వేలు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** గోపవరం మండలంలోని కాలువ పల్లె లో గురువారం ఇది మంచి ప్రభుత్వం తో పాటు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం జరిగింది. ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు ఈ ఓ పి ఆర్ డి షేక్ హసీనా ల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ప్రజలకు వరం లాంటిది అన్నారు. ఇప్పటికే పరిశుభ్రత ఆరోగ్య వ్యవహారాల విషయాలపై ప్రజలకు అవగాహన పెరిగిందన్నారు.టిడిపి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఇంటింటికి అధికారులు తిరిగి సమస్యలను అడిగి పరిష్కరిస్తున్నారు. ఇటువంటి అవకాశం గతంలో ఎప్పుడు లేదని ప్రజలు ఆనంద ఉత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సిబ్బందితో కలిసి ప్రజలకు అన్నివేళ అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తున్నా మన్నారు. ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తేవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహబూబ్ బాషా కోఆప్షన్ మెంబర్ షేక్ మస్తాన్ గ్రామ నాయకులు పి రమణయ్య శేషారెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ శ్రీహరి ఆయా శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవా సమితి వ్యాసరచన పోటీలు.



**బి. కొత్తకోట , శాసనసభ, సెప్టెంబర్ 28 :** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి 99వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు బి కొత్తకోట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శేఖర్ బాబు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా బీ కొత్తకోట సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక రాఘవన్ పాఠశాలలో 8 9 10 తరగతి తరగతుల విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో మానవతా విలువలు, ఆధ్యాత్మిక చింతన, పెంపొందించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సత్యసాయి సేవా సంస్థలు ఈ వ్యాసరచన పోటీలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లాస్థాయి అనంతరం రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి నవంబర్ 23న శ్రీ భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన సందర్భంగా ప్రశాంతి నిలయంలో జరిగే కార్యక్రమంలో వారికి బంగారు పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాసరచన పోటీలకు సహకరించిన రాఘవన్ పాఠశాల కరస్పాండెంట్ వేణుమాధవ్, ప్రిన్సిపాల్ రఘురాం, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం : మడకశిర ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ



**అమరాపురం / శాసనసభ, సెప్టెంబర్ 28 :** మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే మా ఏకైక లక్ష్యమని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంగా మా మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నాగోనపల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మడకశిర నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల్లో ముఖ్యమైన పది హామీలను నెరవేర్చడంతోపాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి మా లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం మడకశిర నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి శూన్యమని వారు పేర్కొన్నారు. అమరాపురంమండలంలో వక్క మార్కెట్లఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.అలాగే చింత మార్కెట్ ఏర్పాటు కుడ చేస్తామని తెలిపారు. తమ్మడే పల్లి పంచాయతీకి 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మంజూరు మరియు ఓ ఆర్ ఎస్ ట్యాంకులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్రమంత్రి కుమారస్వామి సహాయంతో భారీ పరిశ్రమలు తీసుకొని వస్తామని, ముఖ్యంగా ప్రజలకు సాగునీరు రోడ్లు వ్యవస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి మరియు అన్ని వర్గాల వారికి చేతనివ్వడమే మా ఏకైక లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ పేర్కొన్నారు అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రుణ సహాయానికి సంబంధించిన చెక్కులను ఏసి నాగరాజు ఏపీఎం తిప్పనాల సమక్షంలో మహిళలకు చెక్కులను అందజేశారు విద్యాభివృద్ధనిధులను అర్ధాంతరంగాగిన భవనాలకు మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు.అనంతరం ఇండ్ల వద్దకు వెళ్లి మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి , యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ ,వక్కలిగా సాధికారిక అధ్యక్షుడు వీఎం పాండురంగప్ప,శివ రుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి జయరామప్ప ,మారుతి ప్రసాద్,టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప ,టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు,లింగరాజు ,చన్నప్ప,గౌడ రంగప్ప ,రామ్మూర్తి,, గురు సిద్ధప్ప ,గౌడ రంగప్ప, హనుమంతు ,,ఎంపిటిసి ఓంకార్ స్వామి, శ్రీరామ్, క కృష్ణమూర్తి, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినీలకు సైన్స్ ల్యాబ్ రికార్డులను పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ



**గిద్దలూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు,గిద్దలూరు నందు నిర్వహిస్తున్న హైస్కూల్ ప్లస్ బాలికలు కళాశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థినీలకు అవసరమైన సైన్స్ ల్యాబ్ రికార్డులను యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య గురువారం పంపిణీ చేశారు. తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. దాత డాక్టర్ మొర్రి.పిచ్చయ్య మాట్లాడుతూ.చదువుకోవడానికి పేదరికం అడ్డు రాదని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని, విద్యార్థులను మోటివేషన్ చేశారు. ప్రతి విద్యార్థి సామాజిక స్పృహ కలిగి సామాజిక బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి.అనురాధ అధ్యక్షత వహించి దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రసూల్, కళాశాల సిబ్బంది రాజేంద్రప్రసాద్, సగీర్, కాశయ్య, కృపాదానం, శోభారాణి తదితరులు పాల్గొని దాతను అభినందించారు. విద్యార్థులు దాతకు ధన్యవాదాలు తెలిపారు.

## సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ



**జమ్మలమడుగు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్కరణ సభ 27/09/2024 ఉదయం 10 గంటలకు కడప ప్రెస్ క్లబ్లో నిర్వహించబడును. అని స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి జి .ఏసుదాస్ మాట్లాడుతూ.సీతారాం ఏచూరి గారు 1952లో ఆయన జన్మించారు. ఆయన జీవితమంతా ప్రజాసేవకు సమాజ మార్పు కొరకు పేదల కోసం అహర్నిశలు పనిచేసిన గొప్ప వ్యక్తి ఏచూరి గారు చనిపోతూ ఆయన డెడ్ బాడీ ని కూడా ట్రైనీ డాక్టర్లకు ఉపయోగపడుతుందని మెడికల్ కాలేజీకి ఇవ్వాలని చెప్పిన గొప్ప వ్యక్తి ఆయన సంస్కరణ సభ రేపు అనగా 27వ తారీఖున కడపలో ప్రెస్ క్లబ్ లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఈ సంస్కరణ సభకు రాజకీయ నాయకులు మేధావులు ముఖ్యులుగా హాజరవుతున్నారని మరియు వామపక్ష భావాలు కలవారు సమాజం మార్పు కోరుకునేవారు ఈ సంస్కరణ సభలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వినయ్, విజయ్, డిజె.భాష,హాజీ, భీమ, శేఖర్ లు పాల్గొన్నారు.

## గండికోటలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

### ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయండి



**జమ్మలమడుగు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పత్రిక ప్రకటనలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఈ నెల 27వ తేదీ (శుక్రవారం) మధ్యాహ్నం 3 గంటల నుండి గండికోటలో ఘనంగా నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవం లో భాగంగా గండికోటలో ఈక్వెస్ట్ ట్రైన్ ఫెసిలిటీ, చిల్డ్రన్స్ పార్క్, ఏటీఎం పార్కింగ్ ఏరియా, ఎంట్రెన్స్ గేట్ తదితర వాటిని ముఖ్య అతిథులు ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం 5.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గండికోట లోగో, పాంప్లెట్ ను లాంచ్ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాల్ల ఆదినారాయణ రెడ్డి, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారని తెలిపారు.

## 'రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు'



**జమ్మలమడుగు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** నియోజకవర్గంలోని పెద్దముడియం మండలం కూటమి ప్రభుత్వం ఇటీవలె 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం భీమగుండం గ్రామంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ల సమక్షంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రాని చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ గోపాల్ రెడ్డి మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆసరాగా ఏర్పాటుచేసిన లక్ష్మీ వృద్ధాశ్రమంలో అర్హులైన వారిని గుర్తించి చేర్పించాలి...

### రాయచోటి లో జరిగిన వివిధ మండల, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బందికి కోరిన అర్చన విద్యాసంస్థల అధినేత డా పి మ దన మోహన్ రెడ్డి



**రాయచోటి , శాసనసభ, సెప్టెంబర్ 28 :** వృద్ధులకు ఆసరాగా ఏర్పాటుచేసిన లక్ష్మీ వృద్ధాశ్రమంలో అర్హులైన వారిని గుర్తించి అందులో చేర్పించాలని అర్చన విద్యాసంస్థల అధినేత డా పి మదన మోహన్ రెడ్డి కోరారు. గురువారం రాయచోటి ఎంపిడిఓ కార్యాలయంలో లో జరిగిన మండల శాఖాధికారులు మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఎంపిడిఓ మల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి ప్రాంతంలోని 60 సంవత్సరాల వయస్సు నిండినటువంటి ఏ దిక్కూ ఆదరణ లేని వృద్ధుల కోసం అర్చన విజ్ఞాన్ రూరల్ డెవలెప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని (ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా) తిరుపతి నాయుడు కాలనీ లక్ష్మీ వృద్ధాశ్రమం (ఓల్డ్ ఏజ్ హోమ్) ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వృద్ధులు సంతృప్తికరంగా,ఆనందంగా జీవించే పరిస్థితులను ఏర్పాటు చేశామని, ఇక్కడ భోజనం,నివాసం, వైద్యం తదితర అన్ని సౌకర్యాలను ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు , సిబ్బంది మానవతా దృక్పథంతో అర్హులైన వృద్ధులను గుర్తించి, వారిని వృద్ధాశ్రమం నకు వచ్చేలా సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అర్హత గల వృద్ధులు ఇక్కడికి వచ్చేటప్పుడు తమ వెంట ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ను తీసుకురావాలని మదన మోహన్ రెడ్డి కోరారు.

## ఏపీ దళిత వేదిక రౌండ్ టేబుల్ సమావేశం



బద్వేలు , శాసనసభ, సెప్టెంబర్ 28 :బద్వేలు రెవెన్యూ డివిజన్లోని దళితుల భూ సమస్యలు దాడులు అత్యాచారాల నిరోధక చట్టం అమలు కొరకు దళిత గిరిజన సంఘాల రౌండ్ సమావేశం స్థానిక ఎన్జీవో హెూం లో ఏపీ దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు వంగిపురం రెడ్డన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని దళిత వేదిక సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం దళితులకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించుట, దళితులకు అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చేయవలసిన పనులు ప్రభుత్వ అధికారులతో సమన్వయం పై చర్చించుట, క్షేత్రస్థాయి దళిత సమస్యలపై పరిష్కార మార్గాలను గురించి, దళితులకు ముఖ్యమైన రక్షణ చట్టం ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం గురించి, దళితులను ఆర్థిక సామాజిక అభివృద్ధి పై ప్రభుత్వ అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమన్వయంతో నిర్వహించాల్సిన కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి ఎల్లయ్య,సీనియర్ నాయకులు ఎర్రన్న, బిసి సంఘం గురుమూర్తి, ముళ్లపాటి పిచ్చయ్య, బాల ఓబయ్య,గుడిమే బాలస్వామి, పి శిఖామణి, బత్తల కురి కేశవయ్య, ఓ ప్రసాద్ దళితనాయకులు పడిగే వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మునెయ్య, దళితనాయ కులు చెంద్రాయుడు ,తదితర ప్రజాసంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### భూ బాధితుల జిల్లా స్థాయి బహిరంగ సభను జయప్రదం చేయాలి.



బద్వేలు, శాసనసభ, సెప్టెంబర్ 28 : అక్టోబర్ 1న బద్వేలు పట్టణంలో జరుగుతున్న భూ బాధితుల జిల్లా స్థాయి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బద్వేలు పట్టణం లోని సిపిఐ కార్యాలయం జేవి భవనం వద్ద ప్రచార కరపత్రాలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ విడుదల చేసారు. ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ , జి ఓబులేష్ , గుజ్జుల ఈశ్వరయ్య , గాలి చంద్ర హాజరవుతున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గత ప్రభుత్వంలో దగా పడిన భూపాధితులందరూ ఈ బహిరంగ సభకు తరలిరావాలని వారు కోరారు .అదేవిధంగా నియోజకవర్గంలో కబ్జా అయిన ప్రభుత్వ భూములను కాపాడి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వారు నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పి వీ రమణ, పెంచలయ్య, విజయమ్మ, నాయకులు నాగసుబ్బయ్య, ఓబుళపతి ,మోహన్ రెడ్డి ,నరసింహ, సలోమి ,కుమారి ,ఏసన్న ,వెంకటేష్, మధు ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు .

## స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



ముద్దనూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 : స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ముద్దనూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామకుమారి ఆధ్వర్యంలో పిచ్చిమొక్కలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటి సౌజన్య, ఆర్ఐ ఎసిబు , కార్యాలయ సిబ్బంది , గ్రమసేవకులు పల్గొనరు

## స్వచ్ఛత హై కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ సిబ్బంది



సిద్ధవటం , శాసనసభ, సెప్టెంబర్ 28 : మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం స్వచ్ఛత హై కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ మురాషావలీ డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత వీఆర్వోలు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరిచిన స్వచ్ఛత హై కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ చెత్తా పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలు పూర్తిగా తొలగించామని ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రంగా పెట్టుకోవడం మన లక్ష్యమని ఆయన అన్నారు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచాలని ఆయన అన్నారు

## రేంజర్కు ఘనంగా గా వీడ్కోలు



కనిగిరి , శాసనసభ, సెప్టెంబర్ 28 : ప్రకాశంజిల్లా కనిగిరి అటవిక్షేత్ర ధికారి కార్యాలయంలో రేంజర్ కె.రామిరెడ్డి బదిలీ సందర్భంగా ఉద్యోగులు వీడ్కోలు సభను విజయవంతంగా నిర్వహించారు.గత ఐదు సంవత్సరాలుగా కనిగిరి అటవీ క్షేత్ర అధికారి కె.రామిరెడ్డి రేంజిలోని ఉద్యోగుల తోనూ,పర్యావరణ ప్రేమికులతోనూ మమేకమై అటవీ సంపద స్మగ్లర్ల బారిన పడకుండా సిబ్బందికి మెలకువలు చెబుతూ విధి నిర్వహణలో రాణించారు.ఆయన కనిగిరి రేంజ్ లో చేసినటువంటి సేవలను సిబ్బంది కొనియాడారు. బదిలీపై కావలి వెళుతున్న రేంజర్ కె.రామిరెడ్డి ని దుశ్శలువలతో,పులదండలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి డి.ర్.ఓ. తులసీరావు,పామూరు డి.ర్.ఓ. వెంకటసుబ్బయ్య, రెడ్య నాయక్,గార్డ్ నరసింహ, ఫారెస్టర్ వెంకటేశ్వర్లు,బషీర్ మరియు సిబ్బంది వున్నారు.

## గాంధీనగర్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం.





బద్వేలు, , శాసనసభ, సెప్టెంబర్ 28 : మున్సిపాలిటీ 21,22 వార్డులకు సంబంధించి స్థానిక గాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ . నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేలు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులలో కరెంటు మీటర్, వాటర్ ఫెసిలిటీ, రోడ్లు, మురికి కాలువలు, మరియు మొదలైన సమస్యలు స్థానికులు ఆమె దృష్టికి తీసుకురాగా అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ రితిష్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారుల చే ఈ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని వారు ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో మాచపల్లి లక్ష్మీదేవి, చిన్న రెడ్డి శ్రీనివాసరెడ్డి, భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,పెద్ద పకీరయ్య, చిన్న పకీరయ్య, తుంగ నరసింహ, మరియు గాంధీనగర్ సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వం
### - దువ్వూరు టౌన్ ఇంచార్జ్ పాపినేని రాంబాబు

దువ్వూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 : రాష్ట్రంలో దుష్ట పాలన పోయి, ప్రజా పాలన కొనసాగుతుందని దువ్వూరు టౌన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాపినేని రాంబాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని దువ్వూరు వన్ సచివాలయంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మాట్లాడుతూ వందరోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత " ఇది మంచి ప్రభుత్వం" అని నిరూపించు కుంటున్నారు. అలాగే అవ్వ తాతల పెన్షన్ 4,000 వికలాంగుల పెన్షన్ 6000,లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ, ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు కొనసాగు తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ ప్రజలకు అందివ్వడం జరుగుతుందనిఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి,




టౌన్ ఇన్చార్జ్ పాపినేని రాంబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు తాహిర్ హుస్సేన్, కోనేటి హరినాథ్, కొట్టే నాగేశ్వరరావు, అర్డాకుల వీరయ్య, జే ఆశీర్వాదం, సర్పంచ్ దండు చెనరాయుడు,ఎంపీడీవో శివప్రసాద్, ఏపీవో వసంత కుమార్, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, హౌసింగ్ డీఈ గోపాలకృష్ణ, సచివాలయ సిబ్బంది, మండల కేంద్రం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం
## రాజంపేట ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం



సిద్ధవటం , శాసనసభ, సెప్టెంబర్ 28 : సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు పుత్త బాబు ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఆయనను ఘనంగా శాల్వా పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వమని నిరూపించుకున్నరని ఆయన తెలిపారు . బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.అవ్వ తాతల పెన్షన్ 4000 రూపాయలు వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు లక్షలాది మంది పేదలకు ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లు యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ ఆక్ట్ రద్దు వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ ముందుకు కొనసాగుతున్నారు.పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుగవాసి తెలిపారు. ఉప్పరపల్లి గ్రామం నందు తాగునీటి సమస్య మరియు రోడ్ల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరగా అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని సుగవాసి అన్నారు. తదంతరం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే ఎజెండాగా సిపిఐ:

కలసపాడు , శాసనసభ, సెప్టెంబర్ 28 : జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే ఎజెండాగా అక్టోబర్ 1, బద్వేల్ లో జరిగే బహిరంగ సభను విజయ వంతం చేయాలనే లక్ష్యంతో సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ , సహాయి కార్యదర్శి నారాయణ వారి బృందంతో కరపత్రాలు విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏ గ్రామంలో చూసిన భూ సమస్యలు అధికమవడంతో పేదవారికి అన్యాయం జరగకుండా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతిపత్రాన్ని సమర్పించి బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు .కలసపాడునుండి అట్లూరు మండలం వరకు భూ సమస్యలు ఉన్న వారంతా అర్జీలను సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రామకృష్ణ ,ఓబులేసు ,ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి చంద్రకి అందించి సమస్యల



పరిష్కారం కోసం అధిక సంఖ్యలో ప్రజలంతా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చెన్నప్ప, రాములు, హరిత ,పద్మావతి, రజిత, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ చెకుముకి సంబరాలు

కంభం , శాసనసభ, సెప్టెంబర్ 28 : జన విజ్ఞాన వేదిక కంభం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల యందు పాఠశాల స్థాయి సైన్స్ చెకుముకి సంబరాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పాఠశాల స్థాయి చెకుముకి ప్రశ్నాపత్రాలను ఎంఈఓ బి మాల్యాద్రి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఇటువంటి పోటీ పరీక్షల్లో పాల్గొనే అలవాటు చేసుకోవాలని చెప్పారు. జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు నారపరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ఆదిమ మానవుని నుండి ఆధునిక మానవుని వరకు జరిగిన అన్ని పరిణామాలకు సైన్సు ప్రధాన కారణం అని చెప్పారు. ప్రధాన కార్యదర్శి వరికుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని 9 ప్రభుత్వ



మరియు 5 ప్రైవేటు పాఠశాల నుండి 2220 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అక్టోబర్ 1వ తేదీన మండల స్థాయి చెకుముకి పరీక్ష జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ షేక్ నాయబ్ రసూల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు మొయినుద్దీన్, వీరనారాయణ, కాసింపీరా,పాండురంగ,నాగేంద్రం, షేక్ ఇక్బాల్, కె.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవననిర్మాణ యజమానులందరికి ముఖ్య సూచన.
### - పురపాలక సంఘం కమీషనర్ వి.వి.నరసింహ రెడ్డి.



బద్వేలు, శాసనసభ, సెప్టెంబర్ 28 :పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా Construction & Demolition Waste ను బైపాస్ రోడ్డు నందు వేయరాదనీ బద్వేలు మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహ రెడ్డి విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ C&D వేస్ట్ ను "సీమాంక్ హాస్పటల్ పక్కన గల నీటికుంటలో మాత్రమే వేయవలెను"అని. C&D వేస్ట్ ఇక్కడ గాకుండా పురపాలక పరిధిలో వేరే ఎక్కడ వేయడానికి వీలు లేదుఅని.పర్యావరణ పరిరక్షణలో భాగంగా C&D వేస్ట్ పరిశీలన కొరకు పురపాలక సంఘంలో 23 మంది ప్లానింగ్ సెక్రటరీ లతో నిఘా వుంచడం జరిగిందని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లైతే ట్రిప్పు కు 2000/- జరిమానా విధించడం జరుగుతుందనీ మునిసిపల్ కమీషనర్ సూచించారు.

## SBVR విద్యా సంస్థలలో స్వచ్ఛత హి సేవా
### కార్యక్రమములో మునిసిపల్ కమిషనర్ వి.వి.నరసింహ రెడ్డి.



బద్వేలు, , శాసనసభ, సెప్టెంబర్ 28 :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమము మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత ప్రచార కార్యక్రమంలో భాగంగా SBVR విద్యాసంస్థల్లో శ్రమదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ " పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని. పట్టణ పరిశుభ్రతను ప్రోత్సహించడం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం "అని సూచించారు.ఈ కార్యక్రమంలో SBVR విద్యా సంస్థల కరస్పాండెంట్ రామలక్ష్మణ రెడ్డి ,ప్రిన్సిపాల్ కె.వెంకట సుబ్బా రెడ్డి ,SBVR విద్యా సంస్థల సిబ్బంది , పురపాలక సంఘం లోగల ప్రజారోగ్య సిబ్బంది ,సచివాలయం సిబ్బంది SBVR విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

## దువ్వూరు మండలంలో వీఆర్వోల బదిలీలు



దువ్వూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 : మండలంలోని పలు గ్రామాలకు వీఆర్వోలను బదిలీ చేస్తూ ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. దువ్వూరు-1 మునిస్వామి, దువ్వూరు టు జహీరుద్దీన్, పెద్ద జొన్నవరం-సౌజన్య, జిల్లెల్ల-రవీంద్రుడు, కాన గూడూర్ - శోభారాణి, కృష్ణం పల్లె- మహబూబ్ హుస్సేన్, ఇడమడక -హరి, గుడిపాడు- ఫజల్ అలీ, చింతకుంట వన్ - వినోద్, చింతకుంట టు - ఓబులమ్మ, చల్లబసాయపల్లె - మహబూబ్ బాషా, చిన్న సింగన పల్లె -వెంకటేష్, నీలాపురం- గంగయ్య లను నూతన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లుగా ఉన్నతాధికారులు నియమించారు.

## కంచే చేను మేసినట్లుగా ఉన్న పౌరసరఫరాల శాఖ అధికారి తీరు

మార్కాపురం , శాసనసభ, సెప్టెంబర్ 28 :మార్కాపురం స్టాక్ పాయింట్ నుంచి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం పూర్తిస్థాయి లో చేరడం లేదని ఆవేదన చెందుతున్న డీలర్లు స్టాక్ పాయింట్ వద్దే ఒక డీలర్ నుంచి 50 కిలోల బియ్యం తీసుకొని పంపిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ డీటీ స్టాక్ పాయింట్ నుండి డీలర్లకు పంపే రేషన్ బియ్యం లో ప్రతి బస్తాలో తరుగుతో వస్తున్న రేషన్ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకమైన మండల స్టాక్



పాయింట్ నుంచి అక్రమాలకు అడ్డాగా మార్చుకున్న అక్రమంగా తీసుకుంటున్న బియ్యాన్ని టన్నుల లెక్కన బయట వ్యాపారులకు అమ్ముకుంటూ లక్షల్లో గడిస్తున కేజీ, రెండు కేజీల తరుగుతో రేషన్ షాపులకు బియ్యం బస్తాలు తరలిస్తుండటంతో నష్టపోతున్న డీలర్లు ఆందోళన చెందుతున్న నాలుగు మండలాలకు చెందిన సుమారు130 మంది డీలర్లు ఒక్కొక్క డీలర్ నుండి 50 కేజీల రేషన్ బియ్యం బస్తా తీసుకొని పంపిస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారి రేషన్ బియ్యం అవకతవకలపై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని డీలర్లు కోరుతున్నారు.

## ఒత్తిడిని అధిగమించే ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ తరగతులు ముగింపుబి




కాశినాయన , శాసనసభ, సెప్టెంబర్ 28 : కడప జిల్లా కాశినాయన మండలంలో మంగళవారం ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల నందు మేధా యోగ శిక్షణ మూడు రోజులు గురువారంతో ముగిశాయి అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ బి ఎన్ నారాయణరెడ్డి తెలిపారు. బాల బాలికలకు ఒత్తిడిని ఎలా అధిగమించాలని ప్రక్రియను నేర్పించారు విద్యార్థులలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించారు ఏకాగ్రత పెరగడానికి కాన్సెన్ట్రేషన్ ప్రాణాయామము కమ్యూనికేషన్ లైఫ్ స్కిల్స్ 100% గురించి ఎలాంటి సమస్య వచ్చిన దాన్ని ఎలా ఎదుర్కోవాలి వీటితోపాటు ఉజ్జయిశ్వాస ప్రాణాయామము ,ఎలాంటి భోజనం తీసుకుంటే మంచిది శరీరానికి మీరు ఎంత అవసరమో వాటి యొక్క వివరాలు కూడా తెలియజేయడం జరిగిందన్నారు. 13 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు కలిగినటువంటి వారికి యోగ అంశంపై విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ బెంగళూరు ఆశ్రమం కు చెందిన చలపాక సాయికిరణ్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎన్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ,నరసాపురం ఏపీ మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ చంద్ర, వరి కుంట్ల కేజీబీవీ ప్రిన్సిపాల్ మెర్సీ రాణి రెండు స్కూళ్లలో సిబ్బంది పాల్గొన్నారు.



ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఫోటో

## మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు కడప నగర అభివృద్ధిపై రివ్యూ మీటింగ్

### కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి



**కడప , శాసనసభ, సెప్టెంబర్ 28 :** కడప నగరపాలక సంస్థ యందు మున్సిపాలిటీ కమిషనర్ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి కడప నగర అభివృద్ధిపై ఇతర శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. కడప నగరానికి శాశ్వత మంచినీటి సౌకర్యం. బుగ్గ వంక సుందరీకరణ పనులు పారదర్శకమైన పారిశుద్ధ్యం నిర్వహణ వ్యవస్థ రహదారుల మరమ్మత్తులు మురుగు నీటి శుభ్రత కేంద్రాలు మొదలగు అంశాలపై కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు మాధవరెడ్డి అన్నారు.ప్రతి నెలలో ఒకరోజు కడప నగర అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలిపారు.

## ఇది మంచి ప్రభుత్వం - ప్రజలు మెచ్చిన ప్రభుత్వం

### - దువ్వూరు మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణ రెడ్డి



**దువ్వూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వంకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం- ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్నామని భవిష్యత్తులో చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలియజేశారు.తర్వాత స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, ముస్లిం మైనారిటీ నాయకులు, కోనేటి హరినాథ్,కొట్టే నాగేశ్వరరావు, అర్ధాకుల వీరయ్య,జె ఆశీర్వాదం, ఎంపీడీవో శివప్రసాద్, ఏపీఓ వసంత కుమార్, హౌసింగ్ డిఇ గోపాలకృష్ణ, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి, సర్పంచ్ దండు చెనరాయుడు, సచివాలయ సిబ్బంది మండల కేంద్రంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల శుభవార్త..

### జవహర్ నవోదయ స్కూళ్లలో ప్రవేశాల గడువు పొడిగింపు



**రాయచోటి , శాసనసభ, సెప్టెంబర్ 28 :** దేశ వ్యాప్తంగా జవహర్ నవోదయ స్కూళ్లలో 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు గడువును అక్టోబర్ 7 వరకు పొడిగించా రు.సెప్టెంబర్ 23తో ముగియడం తో విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తితో మళ్లీ పొడిగించారు. దరఖాస్తుల దాఖలు చివరి తేదీ తర్వాత రెండు రోజుల పాటు అవకాశం ఉంటుంది. https://cbseitms.rcil.gov. in/nvs/ లేదా https://navodaya.gov.in/nvs/en/Home1 వెబ్సైట్ ల ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు.

## ప్రజలు మెచ్చిన ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం



**బ్రహ్మంగారిమఠం , శాసనసభ, సెప్టెంబర్ 28 :** రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటూ 100 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకుని ప్రజల ముందుకొచ్చిన కూటమీ సర్కారు ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వమని మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దిరసవంచ పంచాయతీలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ గడచిన వంద రోజుల నాటికే మంచి పాలనంటూ ప్రజలతో నీరాజనాలు అందుకున్న ఏకైక ప్రభుత్వం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమీ ప్రభుత్వం ఒక్కటే అన్నారు. రాబోయే రోజుల్లో కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమీర్ భాష, నాయకులు వేల్పుల భాస్కర్ యాదవ్, కేవీ సుబ్బారెడ్డి, కొమ్మినేని భగీరథ నాయుడు, వేల్పుల సుదర్శన్, ముద్దు కృష్ణ నాయుడు, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, సుధాకర్ యాదవ్, మస్తాన్, శ్రీను తోపాటు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కల డా,గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి , శాసనసభ, సెప్టెంబర్ 28 :**నవ్యాంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కల అన్నారు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈరోజు దర్శి టౌన్, క్రిస్టియన్ పాలెం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొని స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు సంబంధించిన గోడపత్రికలను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆవిష్కరించారు. జగన్‌రెడ్డి అరాచకాల నుంచి బయటపడ్డామనే సంతోషంలో ఉన్న సామాన్యులను కష్టం ఎరగని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు నడిపించడమే తమ కూటమిప్రభుత్వం ధ్యేయమన్నారు.కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిద్దాం దర్శిని అభివృద్ధి దర్శిగా మార్చుకుందాం.స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రపంచంలో భారత్‌ను ఆర్థికంగా బలోపేతమైన దేశంగా తీర్చిదిద్దాలని ప్రధాని మోదీ, ఇక్కడేమో ఏపీని స్వర్ణాంధ్రగా రూపొందించాలని సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. తదుపరి మెప్మా అర్బన్ మార్కెట్ డ్వాక్రా గ్రూప్ వారు ఏర్పాటు చేసిన స్టాల్ ని పరిశీలించిన డా, గొట్టిపాటి లక్ష్మీ.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని మరియు దర్శి లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన బాలినేని, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య... కండువా కప్పిన పవన్ కళ్యాణ్

- ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి
- నేడు పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిక
- సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా జనసేనలోకి ఎంట్రీ
- పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్న పవన్




**ఒంగోలు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** జగన్ బంధువు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సాయంత్రం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో.బాలినేనికి అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పి, జనసేనలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఇటీవలే బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే.ఇక, వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా బాలినేనితో పాటు ఇవాళ జనసేన పార్టీలో చేరారు. ఉదయభాను, కిలారి రోశయ్యలకు జనసేనాని పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పవన్ వారికి సూచించారు.

## విపత్కర పరిస్థితుల్లో బాధితులను ఆదుకోవడం ఎంతో గొప్ప విషయం

### టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి, శాసనసభ, సెప్టెంబర్ 28 :** విపత్కర పరిస్థితిలో బాధితులను ఆదుకోవడం ఎంతో గొప్ప విషయమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు టిడిపి యువనాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు రాయచోటి ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ వారు వరద బాధితుల సహాయార్థం 23 వేల రూపాయల చెక్కును టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి గారికి అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ. రాయచోటి పట్టణంలోని మాజీ ఆర్మీ అసోసియేషన్ వారి తరఫున విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందజేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. విజయవాడలో విపరీతంగా కురిసిన భారీ వర్షాల కారణంగా విజయవాడ ప్రాంతం అతలా కుతల మైందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తమ సామాజిక బాధ్యతగా మన ప్రాంతవాసులు 23 వేల రూపాయల చెక్కు అందజేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మిలిటరీ ప్రెసిడెంట్ గురిగింజ బాలాజీ మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కడప ఎం.ఎస్.ఎం.ఈ.నీ తరలించవద్దు. డివైఎఫ్ఐ

### జీవో నెంబర్ 56 రద్దు చేయాలి. డివైఎఫ్ఐ




**జమ్మలమడుగు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** 2024 సెప్టెంబర్ 24వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో ఆర్డర్ పేరిట విడుదల చేసిన, కడప జిల్లా కొప్పర్తి మేఘ ఇండస్ట్రియల్ హబ్ అనుసంధానంగా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ టెక్నాలజీ, టెస్టింగ్ సెంటర్. (ఎం.ఎస్.ఎం.ఈ.) కేంద్ర ప్రభుత్వం ఇస్తే దానిని రాష్ట్ర ప్రభుత్వం క్యాపిటల్ డెవలప్మెంట్ అథారిటీ అమరావతికి తరలించడం దారుణమని తక్షణమే జీవో నెంబర్ 56 రద్దు చేసి ఎంఎస్ఎమ్ఈ టెక్నికల్ సెంటర్ ను తరలింపు ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ విమర్శించారు. గురువారం నాడు జమ్మలమడుగు లోని స్థానిక పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టారు.సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... వై.యస్.రాజశేఖర్ రెడ్డి సీ.ఎం.గా ఉన్నప్పుడు రాయలసీమ నడివోడ్డైయిన కడప జిల్లాలో, ఈ ప్రాంత దీర్ఘకాల కరువు తీర ప్రాంతంగా ఉన్నందున ఉపాధి అవకాశాల కోసం కొప్పర్తి మేఘ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రయత్నించారని, ఆ తర్వాత కొప్పర్తి హబ్ ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్బును అభివృద్ధి చేస్తామని 2024- 25 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాల్లో కూడా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రస్తావన చేశారని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్బకు అనుసంధానంగా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ టెక్నాలజీ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఎం.ఎస్.ఎం.ఈ.) ను చంద్రబాబు నాయుడు రాయలసీమ వాసైన సీ.ఎం.గా ఈ ప్రాంత నిరుద్యోగ విద్యావంతులైన యువతి, యువకులకు 17 రంగాల్లో ఉచిత స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వటానికి ఏర్పాటు చేసిన కేంద్రా ప్రభుత్వం అమరావతికి తీసుకెళ్లడం దురదృష్టకరమన్నారు. అవసరమైతే అమరావతిలో మరో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అంతేగాని కడప నుండి అమరావతి క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కి తీసుకెళ్లడం వై.ఎస్. కుటుంబం పై ఉన్న ద్వేషంతో కడప జిల్లాకు, ఈ ప్రాంత ప్రజలకు, రాయలసీమ కరువు పీడిత ప్రాంత నిరుద్యోగులకు అన్యాయం తీవ్రంగా చేయడమేనని వారు విమర్శించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్ నాయకులు కృష్ణారెడ్డి ,పుష్పరాజ్ ,రవి రాజేష్ ,దాసు తదితరులు పాల్గొన్నారు.

### మూసీ ప్రక్షాళన షురూ - పరీవాహక ప్రాంతాల్లో సర్వే స్టార్ట్ - ఆ భవనాలకు మార్కింగ్

ఒక్కో ఇంట్లో తాము మూడు, నాలుగు కుటుంబాలుగా కలిసి ఉంటున్నామని ఇప్పుడు ప్రభుత్వం ఇస్తానంటున్న ఒక్క డబుల్ బెడ్ రూం ఇంట్లో తమ కుటుంబాలన్నీ ఎలా ఉండగలవని ఆందోళన వ్యక్తం చేశారు."మేముంటున్న ఇంటిపై లోన్ కూడా తీసుకున్నాం. అది ఇంకా తీరలేదు. మేము కట్టుకున్నంత ఇళ్లు ఇస్తానంటే సరే, లేకుంటే ఇక్కడ నుంచి వెళ్లేది లేదు. ఆక్రమించిన పెద్దోళ్ల ఇళ్లు కూల్చేదు లేదు కానీ పేదోళ్ల బతుకులతో ఆడుకుంటున్నారు. మేము తెలియక కొన్న స్థలాలపై మాత్రం ఇంత దారుణంగా ప్రవర్తిస్తున్నారు. గత 20 ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇళ్లను ఖాళీ చేసి వెళ్లమంటే ఎక్కడకని పోవాలి. ఇప్పటివరకు మూసీ నది నీళ్లు ఒక్కచుక్క కూడా రాలేదు. మరి ఎందుకని ఇప్పుడు విరగగొడుతున్నారు."-బాధితులు మాకు విషం ఇచ్చి మా ఇళ్లకు మార్కింగ్ చేయండి : చైతన్యపురి ఫణిగిరి కాలనీ, న్యూమారుతి నగర్, సత్యనగర్‌లలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు పోలీసులు, రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. తమకు విషం ఇచ్చి తమ ఇళ్లకు మార్కింగ్ చేసి తొలగించండి అంటూ ఆందోళన చేశారు. అధికారులు రివర్ బెడ్‌లో ఉన్న ఇంటి వివరాలు, యజమానుల వివరాలు నమోదుచేసే పత్రాలను ఒక్కసారిగా ఆగ్రహంతో స్థానికులు చింపేశారు. మార్కింగ్ చేసేందుకు ఉపయోగించే ఎరుపు రంగును సిబ్బంది నుంచి లాక్కున్న ఓ యువకుడు, దూరంగా విసిరేశాడు. రివర్‌బెడ్‌లో ఉన్న నిర్మాణాల సర్వే, మార్కింగ్ ప్రక్రియ అంతా ఆయా ప్రాంతాలకు చెందిన కలెక్టర్, డిప్యూటి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్లు, పోలీసులు, విజిలెన్స్ అధికారుల సమక్షంలో జరిగింది. ఈ నేపథ్యంలో నిర్వాసితులు మాత్రం తమ ఇళ్ల తొలగింపునకు ససేమిరా అంటున్నారు. అధికారులు మాత్రం పునరావాస చట్టం ప్రకారం బాధితులకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు, పరిహారం చెల్లించాకే మూసీ నదీ గర్భంలో ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేస్తున్నారు.

## ఫార్మా సిటీ వ్యవహారంలో కేటీఆర్ సంచలన ఆరోపణలు

ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని సీఎం మాట్లాడుతున్నారని, కానీ వీటి కోసం ఎక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించారా? అని ప్రశ్నించారు. వీటి కోసం భూమిని సేకరించకపోతే... తాము గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దానిని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తారని నిలదీశారు. ఫార్మా సిటీ రద్దు కాలేదని చెప్పి, న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టించారని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.ఫోర్త్ సిటీ పేరుతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులకు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చే కుట్ర జరుగుతోందన్నారు. ఆ కుట్రలో భాగంగానే ఫార్మా సిటీ కొనసాగుతోందని హైకోర్టుకు నివేదిక ఇచ్చి, రద్దు చేస్తున్నట్లు వివిధ సందర్భాల్లో ప్రకటించారని ఆరోపించారు. ఫార్మా సిటీ వెనుక జరిగిన వేల కోట్ల రూపాయల కుంభకోణాన్ని త్వరలో బయటపెడతామని కేటీఆర్ అన్నారు.బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాల్లో రూ.64 వేల కోట్ల పెట్టుబడులతో ఫార్మా సిటీని ప్రతిపాదించామన్నారు. నిబంధనల ప్రకారమే తాము భూసేకరణ చేపట్టామన్నారు. ఆ భూములను ఇతర అవసరాలకు మళ్లించవద్దన్నారు. ఈ 14 వేల ఎకరాల్లో ఫార్మా సిటీని ఏర్పాటు చేయకుంటే రైతులకు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందన్నారు.

## కీ.శే. మాగుంట పార్వతమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**ఒంగోలు , శాసనసభ, సెప్టెంబర్ 28 :**నెల్లూరు లోని మాగుంట స్వగృహం లో కీ.శే. మాగుంట పార్వతమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ గొట్టిపాటి రవి కుమార్,దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి శ్రీమతి డా.గొట్టిపాటి లక్ష్మి శ్రీ డా. కడియాల లలిత్ సాగర్, మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.న్. విజయకుమార్,కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు పనబాక లక్ష్మీ తదితర నాయకులు మరియు దర్శి నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు ఉన్నారు.డా,లక్ష్మీ మాట్లాడుతూ మాగుంట పార్వతమ్మ ప్రకాశం జిల్లాలో విశేషసేవలందించారని కొనియాడారు.

## మెరిసిన డాల్ఫిన్ డేల్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

### అభినందించిన కరస్పాండెంట్ పంజం సుకుమార్ రెడ్డి



**రైల్వే కోడూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 :** రైల్వే కోడూరు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు ఓబులవారిపల్లి మండలం ఏపీ ఆర్ ఎస్ సంజీవపురం నందు నిర్వహించారు. అండర్ 17 బాలికల విభాగం లో డాల్ఫిన్ డేల్ హై స్కూల్ విద్యార్థులు ( షటిల్ బ్యాట్మింటన్) ఎం ,శ్వేత వి హాసిని, అండర్ 17 బాలుర విభాగంలో పి. దీక్షిత్, ఎస్ .కార్తీక్ అండర్ 14 బాలికలు (చెస్ )ఎస్. సంహిత పి.యజ్ఞ. అండర్ 14 బాలురు (అథ్లెటిక్స్) ఏ. అభిషేక్ రెడ్డి, లు విజేతలు గా నిలిచారు . ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ విజేతలను అభినందించారు.వ్యాయామ ఉపాధ్యాయుడు మనోజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల కుమార్, ఇంచార్జ్ టి చెంగయ్య, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## అర్ధవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉప విద్యాశాఖ అధికారి




**అర్ధవీడు, మలుపు-సెప్టెంబర్ - 26 :** అర్ధవీడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వర్ గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాలను పరిశీలించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ పనితీరును పరిశీలించి సూచనలు చేశారు. సాంకేతికత ప్రపంచాన్ని అరచేతిలో ఉంచిందని, అన్ని విషయాలను అలవోకగా అర్థం చేసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం హర్షనీయమని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి. అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల సందర్శన



**కంభం , శాసనసభ, సెప్టెంబర్ 28 :** కంభం మండలంలోని రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల మరియు సత్యనారాయణ ఎయిడెడ్ పాఠశాల ను గురువారం మండల విద్యాశాఖ అధికారులు బి.మాల్యాద్రి ,కె.శార్వాణి సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను,మధ్యాహ్న భోజనాలను, పాఠశాలవసతులు, సౌకర్యాలను పరిశీలించారు. ఎంఈఓ-2 శార్వాణి మధ్యాహ్న భోజనాల మెనూ మరియు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సూచనలు చేశారు. పాఠశాల పారిశుధ్య అంశాలపై ఆరా తీశారు పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలనీ,తద్వారా విద్యార్థులలో ఉద్యాన మరియు వ్యవసాయ ఆధారిత అవగాహన కలిగించాలనన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం సీఆర్పీలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ కు రూ.10116ల విరాళం



**గిద్దలూరు , శాసనసభ, సెప్టెంబర్ 28 :**గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు బెస్తవారిపేటకు చెందిన బనగానపల్లె బాబులయ్య తన వంతు సహకారంగా రూ. 10116 లు అక్షరాల పదివేల నూట పదహార్లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల ఆదాము, పెద్ద ల్. కె.టి. డీకే, దూదేకుల చిన్న ఖాదరయ్య, తదితరులు పాల్గోన్నారు

## పదిరాష్ట్రాలలో పెసా యాక్ట్ అమలులో ఉంది

కేంద్రం ఇచ్చిన నిధులు కూడా ఏండ్ల కొద్దీ మురిగిపోతున్నాయని, గ్రామ సభ ద్వారా గ్రామాలకు ఏం అవసరమో వాటికి అనుమతులు వచ్చేలా చూడాలని కోరామని ఆమె తెలిపారు.అంతేకాకుండా..'అటవీ ప్రాంత గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలకు అధికారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసాం. హైడ్రాకు స్వయం ప్రతిపత్తి ఇచ్చాము. వరదలతో నష్టపోయిన ప్రాంతాల దగ్గర కూడా ఇలాంటి వ్యవస్థ కావాలనే డిమాండ్ వస్తుంది. మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం ప్రజల నుంచి హైడ్రా లాంటి వ్యవస్థల కోసం డిమాండ్ వస్తుంది. కబ్జాదారులు కొంతమంది పేదలను ముందుపెట్టి వారి అక్రమ నిర్మాణాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. చెరువులను కాపాడాలి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే చర్యల్లో భాగంగానే హైడ్రా కూల్చివేతలు. అందరూ సహకరించాలి. కూల్చివేతలతో నిజమైన పేదవాళ్ళకు నష్టం కలగకుండా చూడాలని, వారిని ఆదుకునే దిశగా సీఎం ను కలిసి సానుకూల నిర్ణయం దిశగా ప్రయత్నం చేస్తా.' అని మంత్రి సీతక్క అన్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 సెప్టెంబర్ - 2024

## ప్రకాష్‌రాజ్‌కు మంచు విష్ణు స్ట్రాంగ్ కౌంటర్



తిరుమల లడ్డూ వ్యవహారంలో ప్రకాష్‌రాజ్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు మా అధ్యక్షుడు మంచు విష్ణు. 'ప్రకాష్‌రాజ్ మీరు ఇలాంటి మాటలు మాట్లాడాల్సిన అవసరం లేదు.తిరుమల లడ్డూ కేవలం ప్రసాదం మాత్రమే కాదు. నాలాంటి కోట్లాది హిందువుల విశ్వాసానికి ప్రతీక. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని ఇప్పటికే కోరారు. ఇందులో మతపరమైన వ్యాఖ్యలు ఎక్కడున్నాయి?మీ పరిధుల్లో మీరు ఉండండి.' అని మంచు విష్ణు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.ఆ మధ్య జరిగిన 'మా' ఎన్నికల సమయంలో మంచు విష్ణు, ప్రకాశ్ రాజ్‌ల మధ్య ఎటువంటి వార్ నడిచిందో తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఈ ఎన్నికల గురించి మాట్లాడుకోవడం విశేషం. ఆ ఎన్నికలలో మంచు విష్ణు గెలిచి.. 'మా' బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వీరిద్దరూ కామ్‌గా ఎవరిపని వారు చేసుకుంటూ వెళుతున్నారు. మళ్లీ ఇన్నాళ్లకూ తిరుపతి లడ్డు కల్తీ విషయంలో పవన్ కళ్యాణ్ చేసిన ట్వీట్‌పై మాటల యుద్ధానికి దిగారు.

## ఆయనతో వర్క్ చేయటం డ్రీమ్ కమ్ ట్రు అనిపించింది : మంజు వారియర్




సూపర్‌స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టైయాన్- ది హంటర్'. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. కె.ఇ.జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ ను నిర్మించారు.శుక్రవారం ఈ ఆడియో వేడుకల చెన్నైలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో..వేట్టైయాన్ మూవీ టీమ్ పాల్గొంది. ఈ ఈవెంట్ లో సూపర్ స్టార్ రజినీకాంత్ మాట్లాడుతూ.. "వేట్టైయాన్- ది హంటర్' నిర్మాణం చేసిన లైకా ప్రొడక్షన్స్ సంస్థకి, మంజు వారియర్, రానా దగ్గుబాటి సహా ఇతర నటీనటులకు, కు వర్క్ చేసిన టెక్నీషియన్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అందరికీ ధన్యవాదాలు అన్నారు.


## చాన్నాళ్లకు 'రక్త్‌బ్రహ్మాండ్'తో

మా ఇంటి బంగారం'గా ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది అందాల నాయిక సమంత. అనారోగ్య కారణాలతో కొంత కాలంగా సినిమాల నుంచి విరామం తీసుకున్న ఈమె..ఇప్పుడు తన రాబోయే ప్రాజెక్టుల కోసం రంగంలోకి దిగనుంది. ప్రముఖ దర్శకనిర్మాతలు రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్న వెబ్‌సిరీస్ 'రక్త్‌బ్రహ్మాండ్'. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. రాహి అనిల్ బార్వే దీన్ని తెరకెక్కిస్తున్నారు.ఈ యాక్షన్ ఫాంటసీ సిరీస్‌లో సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈమె సిరీస్ చిత్రీకరణను ప్రారంభించినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. "ఎప్పటికీ కలలు కనడం ఆపొద్దు. చాలా కాలం తర్వాత మళ్లీ సెట్స్‌పైకి రావడం ఆనందంగా ఉంది" అని వ్యాఖ్యల్ని జోడించింది.వామికా గబ్బి, ఆదిత్య రాయ్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోసం, నమ్మకద్రోహం, ప్రేమ, త్యాగం లాంటి అంశాలతో భారతీయ సినిమా తెరపై ఇప్పటి వరకు రాని సరికొత్త కథాంశంతో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఓటీటీ వేదికగా విడుదల కానుందీ సిరీస్.

## 18వ చిత్రం కోసం 12 ఎకరాల్లో



సాయి దుర్గాతేజ్ కథానాయకుడిగా ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి దర్శకత్వం వహిస్తున్నారు.కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాతలు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా తొలి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయింది. కొన్ని యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కించారు. తదుపరి షెడ్యూల్ చిత్రీకరణ కోసం 12 ఎకరాల్లో భారీ సెట్స్‌ని తీర్చిదిద్దుతున్నారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్ని పంచనున్న ఓ గాఢమైన కథ ఇది, సాయి దుర్గా తేజ్ మాస్ అవతారంలో అలరిస్తారని సినీ వర్గాలు తెలిపాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం కోసం అత్యున్నత సాంకేతిక బృందం పనిచేస్తోందని పేర్కొన్నాయి.






## మహేష్ మేనల్లుడితో సితార కొత్త మూవీ..!

సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ఓ పక్క భారీ సినిమాలు చేస్తూనే మరోపక్క యువ హీరోలతో వైవిధ్యమైన సినిమాలను నిర్మిస్తున్నారు నిర్మాత సూర్యదేవర నాగ వంశీ.లేటెస్ట్ గా సితార బ్యానర్ నుంచి మహేష్ మేనల్లుడు గల్లా అశోక్ హీరోగా చేస్తున్న సినిమా పూజా కార్యక్రమాలు జరిగాయి. సితార ఎంటరైన్మెంట్స్ 27వ ప్రాజెక్ట్ గా ఈ సినిమా వస్తుంది. ఈ పూజా కార్యక్రమాలకు సూపర్ స్టార్ మహేష్ సతీమణి నమ్రత ఘట్టమనేని అటెండ్ అయ్యారు.నమ్రత ఫస్ట్ క్లాప్ కొట్టగా పద్మ గల్లా, మంజుల స్వరూప్ చేతుల మీదుగా స్క్రిప్ట్ అందించారు. సినిమా ఘన విజయం సాధించాలని అతిథులు ఆకాంక్షించారు. గల్లా అశోక్ సరసన గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాలో రాహుల్ విజయ్, శివాత్మిక కూడా మరో జంటగా నటిస్తున్నారు.యువ దర్శకుడు ఉద్భవ్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా అమెరికా నేపథ్యంలో సాగుతుందని తెలుస్తుంది. ఈ నెల ఆఖరికి సినిమా రెగ్యులర్ షూట్ కి వెళ్తుంది. సినిమా అంతా ఫుల్ ఎంటర్టైన్మెంట్ తో సాగుతుందని.. దానితో పాటు హృదయాన్ని హత్తుకునే డ్రామా కూడా ఉంటుందని దర్శక నిర్మాతలు చెప్పారు. ఈ సినిమాకు భరధ్వాజ్ ఆర్ కెమెరా మెన్ గా పనిచేస్తున్నారు.సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సం యుక్త బ్యానర్ లో సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని డీటైల్స్ త్వరలో వెల్లడించనున్నారు. సితార బ్యానర్ నుంచి ఇప్పటికే డీజే టిల్లు, మ్యాడ్, టిల్లు స్క్వేర్ సినిమాలు రాగా వాటి తరహాలోనే ఈ సినిమా కూడా వాటి సరసన నిలుస్తుందేమో చూడాలి. ప్రస్తుతం సితార బ్యానర్ నుంచి బాలకృష్ణ బాబీ కాంబో సినిమా సెట్స్ మీద ఉంది. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్ కేటాయిస్తున్నట్టు తెలుస్తుంది. ఐతే ఓ పక్క స్టార్స్ తో భారీ సినిమాలు చేస్తూనే మీడియం బడ్జెట్ తో కూడా సినిమాలు చేస్తున్నారు నాగ వంశీ .

## కంగువా రిలీజ్ డేట్ మారింది.. ప్రేక్షకుల ముందుకు ఎప్పుడంటే..



సరికొత్త కథాంశంగా తెరకెక్కిన చిత్రం కంగువ. తమిళ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ఈ కు దర్శకుడు శివ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని "గ్రీన్ స్టూడియో" నిర్మించింది.ఈ కోసం సూర్య ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.సరికొత్త కథాంశంగా తెరకెక్కిన చిత్రం కంగువ. తమిళ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ఈ కు దర్శకుడు శివ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని "గ్రీన్ స్టూడియో" నిర్మించింది. ఈ కోసం సూర్య ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.సూర్యతో పాటు బాబీ డియోల్, దిశా పటాని, నటరాజన్, యోగి బాబు, సుదీప్ సంజీవ్ నటించారు. అలాగే నటి దిశా పటానీ తమిళంలో తొలిసారి నటిస్తుంది. ఈ షూటింగ్ 2021లో ప్రారంభమైంది. కానీ కరోనా కారణంగా ఆలస్యం అవుతూ వచ్చింది.ప్రస్తుతం ఈ షూటింగ్ పూర్తి చేసుకుని చివరి వర్క్ జరుపుకుంటుంది.అయితే ఈ అక్టోబర్ 10న విడుదల కావాల్సి ఉండగా, రజినీకాంత్ "వెట్టయన్" విడుదల కారణంగా కంగువ విడుదల వాయిదా పడింది.తాజాగా కంగువ నయా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసింది. కంగువ చిత్రాన్ని బాలల దినోత్సవం, 2024 "నవంబర్ 14"న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 10 భాషల్లో విడుదల కానుందని తెలుస్తోంది.మ్యూజిక్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. జూలై 23న సూర్య పుట్టినరోజు సందర్భంగా ఈ టైటిల్ సాంగ్ "ఫైర్ సాంగ్"ని చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సాంగ్ యూట్యూబ్ లో రికార్డ్ క్రియేట్ చేసింది.

## ప్రపంచ క్రికెట్ లో పెను సంచలనం.. ఇకపై కూన అనలేరు



వన్డే ప్రపంచ కప్ లో పాకిస్థాన్ లాంటి మాజీ చాంపియన్ ను ఓడించింది.. టి20 ప్రపంచ కప్ లో సెమీఫైనల్స్ వరకు చేరింది.. వన్డేల్లో మేటి జట్లనూ మట్టికరిపిస్తోంది..టెస్టుల్లో కాస్త నిలకడ తోడైతే ప్రపంచ స్థాయి జట్టుగా హోదా ఇవ్వొచ్చు. ఈ క్రమంలో ఈ చిన్న జట్టు ఓ పెద్ద విజయాన్ని సాధించింది. ఇప్పటివరకు ఒక్క వన్డే కూడా గెలవని ప్రత్యర్థిపై ఏకంగా సిరీస్ ను సాధించింది.దక్షిణాఫ్రికాకు నిద్ర లేని రాత్రులు షార్జా.. ఇప్పుడు క్రికెట్ అభిమానులు అందరూ మర్చిపోయిన పేరు. 30 ఏళ్ల కిందట షార్జాలో క్రికెట్ టోర్నీ అంటే భారత్ లోని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసేవారు. మరీ ముఖ్యంగా భారత్- పాకిస్థాన్ మధ్యన ఇక్కడ వేసవిలో క్రికెట్ పోటీలు జరిగేవి. నాడు ఐపీఎల్ లేకపోవడంతో షార్జా మ్యాచ్ లు మంచి మజా ఇచ్చేవి. కానీ, ఫిక్సింగ్ భూతంతో షార్జా ప్రతిష్ఠ మసకబారింది. అలాంటి చోట ఇప్పుడు దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతోంది అఫ్ఘానిస్థాన్. స్వదేశంలో మ్యాచ్ లు ఆడే పరిస్థితి లేకపోవడంతో భారత్, షార్జాలను తమ వేదికలుగా చేసుకుంటోంది అఫ్ఘాన్.తొలి వన్డేలోనే చుక్కలు మూడు మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా దక్షిణాఫ్రికాతో గత బుధవారం షార్జాలో తొలి వన్డే ఆడిన అఫ్ఘానిస్థాన్ ప్రత్యర్థికి చుక్కలు చూపింది. ప్రపంచ క్రికెట్ లో పెద్ద జట్లలో ఒకటైన సఫారీలను కేవలం 106 పరుగులకే చుట్టేసింది. కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఈ టార్గెట్ ను కొట్టేసింది.శుక్రవారం రెండో వన్డేలో మొదట బ్యాటింగ్ కు దిగి ఏకంగా 311 పరుగులు చేసింది. ఆపై దక్షిణాఫ్రికాను 134 పరుగులకే ఆలౌట్ చేసింది. 177 పరుగుల ఆధిక్యంతో గెలుపొంది సిరీస్ ను మరో మ్యాచ్ ఉండగానే కైవసం చేసుకుంది. పరుగుల పరంగా వన్డేల్లో అఫ్ఘానిస్థాన్ కు ఇదే అతిపెద్ద విజయం. అంతేకాదు.. దక్షిణాఫ్రికా వన్డే విజయం, వన్డే సిరీస్ సాధించడం కూడా ఇదే మొదటిసారి. శుక్రవారం మ్యాచ్ లో బర్త్ డే బాయ్ రషీద్ ఖాన్ 19 పరుగులే ఇచ్చి 5 వికెట్లు తీసి అఫ్గాన్ కు మరుపురాని విజయాన్ని అందించాడు.షార్జాలో అఫ్ఘానిస్థాన్ ప్రదర్శన చూసిన వారికి ఇకపై ఆ జట్టును పసికూన అనడానికి సందేహిస్తారేమో..? బ్యాటింగ్ లో, బౌలింగ్ లో ఆ స్థాయిలో అదరగొడుతోంది అఫ్ఘానిస్థాన్. ఆ జట్టుకు చెందిన అజ్మతుల్లా ఒమర్జాయ్ దక్షిణాఫ్రికాపై 50 బంతుల్లోనే 86 పరుగులు బాదేశాడు. జట్టు స్కోరును 300 దాటించాడు. ఇక రషీద్ తో పాటు నంగేలియా కరోటే అనే కొత్త కుర్రాడు 4 వికెట్లు తీశాడు.

## బతికిపోయిన బంగ్లాదేశ్.. అది అడ్డుపడకపోతే మూడో రోజే కథ ముగిసేది!



భారత్-బంగ్లాదేశ్.. రెండూ మిత్రదేశాలు. ఇరు కంట్రీస్ మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. కానీ క్రికెట్‌లో మాత్రం ఇద్దరి మధ్య శత్రుత్వం ఉంది. టీమిండియా బంగ్లాను అంత సీరియస్‌గా తీసుకోదు.కానీ ఆ జట్టు మాత్రం మనతో మ్యాచ్ అంటే ఓవరాక్షన్ చేస్తుంది. ఒకవేళ గెలిస్తే ఆ టీమ్ ప్లేయర్లు చేసే అతిని తట్టుకోవడం కష్టం. అందుకే ఎప్పుడు బంగ్లా ఎదురుపడినా చిత్తుగా ఓడిస్తుంది మెన్ ఇన్ బ్లూ. ఇప్పుడు కూడా అదే రిపీట్ అవుతోంది. రెండు టెస్టుల సిరీస్ కోసం ఇక్కడికి వచ్చిన షంటో సేన ఇప్పుడు ఓటమి ముంగిట నిలబడింది. పాకిస్థాన్‌ను క్లీన్‌స్వీప్ చేసి భారత్‌ను కూడా ఓడిస్తామంటూ కొన్ని వారాల కింద బిల్డప్ ఇచ్చిన బంగ్లాదేశ్ ఇప్పుడు టీమిండియా ముందు సాగిలపడుతోంది. చెన్నై టెస్ట్‌లో ఆ టీమ్ ఓటమి ఖాయంగా మారింది. అయితే మూడో రోజే బంగ్లా టైగర్స్ కథ ముగియాల్సింది. కానీ అదృష్టం కొద్దీ బతికిపోయింది.బ్యాడ్ లైట్ కారణంగా మూడో రోజు ఆట నిర్దిష్ట సమయం కంటే ముందే ఆగిపోయింది. మబ్బులు కమ్మి కాస్త చీకటి రావడంతో నిర్ణీత ఓవర్ల కంటే ముందే డే-3 గేమ్‌ను నిలిపివేశారు అంపైర్లు.

అప్పటికే బంగ్లాదేశ్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 158 పరుగులు. కెప్టెన్ నజ్ముల్ హసన్ షంటో (51 నాటౌట్), ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ (5 నాటౌట్) క్రీజులో ఉన్నారు. మూడు వికెట్లు తీసి జోరు మీదున్నాడు టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్. షాద్మన్ ఇస్లాం (35), మోమినుల్ హక్ (13)తో పాటు సీనియర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం (13)ను ఔట్ చేశాడు అశ్విన్. పిచ్ స్పిన్‌కు అనుకూలిస్తుండటం, అశ్విన్ జోరు మీదుండటంతో మూడో రోజు బంగ్లా మరో మూడ్నాలుగు వికెట్లు కోల్పోవడం ఖాయంగా కనిపించింది. వాతావరణం అనుకూలించి ఆట మరింత సేపు సాగితే ఆ టీమ్ ఇన్నింగ్స్ ఇంకా డేంజర్‌లో పడేది.వెలుతురు సమస్య రావడంతో బంగ్లాదేశ్ బతికిపోయింది. ఆట మరికొద్ది సేపు జరిగితే ఆ టీమ్ మిడిలార్డర్ బ్యాటర్లంతా పెవిలియన్‌కు చేరేవారు. అదే జరిగితే నాలుగో రోజు కనీసం పోరాడే అవకాశం కూడా దొరికేది కాదు. ఎందుకంటే పిచ్ నుంచి ఇంకా పేసర్లకు మద్దతు దొరుకుతోంది. అదే టైమ్‌లో బాల్ గింగిరాలు తిరుగుతోంది. కాబట్టి అటు పేస్, ఇటు స్పిన్ ధాటికి బంగ్లా లోయరార్డర్ తట్టుకొని నిలబడటం కష్టం. ఆదివారం మార్నింగ్ సెషన్‌లోనే ఆ టీమ్ కథ ముగిసే ఛాన్స్ ఉండేది. కానీ బ్యాడ్ లైట్ వల్ల మూడో రోజు త్వరగా ఆట నిలిచిపోవడంతో షంటో, షకీబ్ బతికిపోయారు. లిటన్ దాస్ నెక్స్ట్ బ్యాటింగ్‌కు వస్తాడు. కాబట్టి నాలుగో రోజు లంచ్ వరకు పోరాడే ఛాన్స్ ఆ టీమ్‌కు దొరికింది. ఎలాగూ ఓడిపోవడం ఖాయం, కానీ బ్యాడ్ లైట్ వల్ల బంగ్లాకు ఫైట్ చేసే అవకాశం దొరికింది. ఆ టీమ్ విజయానికి ఇంకా 357 పరుగుల దూరంలో ఉంది. ఇంకా రెండ్రోజుల ఆట మిగిలి ఉన్నా చేతిలో 6 వికెట్లే ఉన్నాయి. ప్రధాన బ్యాటర్లు ముగ్గురే ఉన్నారు. కాబట్టి బంగ్లా ఓటమి తథ్యం. అయితే టీమిండియా గెలుపును ఆ టీమ్ ఎంత ఆలస్యం చేస్తుందో చూడాలి.

## 1వ టెస్టు బంగ్లాదేశ్‌ను 158/4కి తగ్గించిన భారత్, రవిచంద్రన్ అశ్విన్ ముగ్గురిని ఎంపిక చేశాడు



వెటరన్ ఆఫ్ స్పిన్ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ మూడు కీలక వికెట్లు పడగొట్టడంతో భారత్ బంగ్లాదేశ్‌ను 37.2 ఓవర్లలో 158/4కి తగ్గించింది, బ్యాడ్ లైట్ కారణంగా ప్రారంభంలోనే, %వీ.ూ%. చిదంబరం స్టేడియంలో శనివారం జరిగిన మొదటి టెస్టులో మూడో రోజు.మరో రెండు రోజుల ఆట మిగిలి ఉన్నందున, మ్యాచ్‌లో స్పష్టంగా డ్రైవర్ సీటులో ఉన్న భారత్ ముందుగా ఆరు వికెట్లు ఎంచుకుందా లేదా ఛేజింగ్‌ను బాగా ప్రారంభించిన బంగ్లాదేశ్, మిగిలిన వాటిని చేయడం ద్వారా అసాధ్యమైనదాన్ని ఆర్కెస్ట్రేట్ చేస్తుందా అనేది ఇప్పుడు వేటాడటం.357 పరుగులు. కెప్టెన్ నజ్మల్ హొస్సేన్ శాంటో 51 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు, షకీబ్ అల్ హసన్ అతనికి ఐదు నాటౌట్‌గా నిలిచాడు.ఓపెనర్లు జకీర్ హసన్ మరియు షాద్మాన్ ఇస్లాం తమ పగలని 56 పరుగుల భాగస్వామ్యాన్ని పునఃప్రారంభించడంతో చివరి సెషన్ ప్రారంభమైంది. జస్ప్రీత్ బుమ్రా జకీర్‌ను డ్రైవ్‌కు వెళ్లేలా ప్రలోభపెట్టడానికి ముందు వీరిద్దరూ తమ ఓపెనింగ్ భాగస్వామ్యానికి కేవలం ఆరు పరుగులను మాత్రమే జోడించగలిగారు మరియు యశస్వి జైస్వాల్ గల్లీ వద్ద అతని ఎడమవైపుకి డైవ్ చేసి అద్భుతమైన క్యాచ్ పట్టారు.అశ్విన్‌ను ఇస్లాం మరియు శాంటో మూడు బౌండరీలు బాదాడు, ఆఫ్ స్పిన్నర్ మిడ్-వికెట్‌లో శుభ్‌మాన్ గిల్‌కి ఫ్లిక్ చేయడానికి ముందు, క్యాచ్‌ను పూర్తి చేయడానికి ముందుకు డైవ్ చేశాడు. షాంటో తన లాఫ్ట్, పుల్ మరియు రివర్స్ స్వీప్‌తో ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నప్పటికీ, అశ్విన్ బంతిని మోమినుల్ హక్ యొక్క వెలుపలి అంచు నుండి వంకరగా మరియు ఆఫ్-స్టంప్ కొట్టడం ద్వారా స్ట్రైక్ కొనసాగించాడు.శాంటో బౌండరీలు కొట్టడం కొనసాగించాడు మరియు 55 బంతుల్లో అశ్విన్‌ను సిక్స్‌కి స్వీప్ చేయడం ద్వారా అతని యాభైని అందుకున్నాడు. కానీ అవతలి ఎండ్ నుండి, అనుభవజ్ఞుడైన ఆఫ్ స్పిన్నర్ ముష్ఫికర్ రహీమ్‌ను అవుట్ చేసాడు, అతను డ్రైవ్‌ను తగ్గించలేకపోయాడు మరియు కె.ఎల్. మిడ్ ఆన్‌లో రాహుల్ అద్భుతమైన ఫార్వర్డ్ డైవింగ్ క్యాచ్ పట్టాడు.మహ్మద్ సిరాజ్ డ్రింక్స్ తర్వాత బౌలింగ్ అటాక్‌లోకి తిరిగి వచ్చిన కొద్దిసేపటికే, బ్యాడ్ లైట్ కారణంగా ఆటగాళ్ళు బయటికి వెళ్లిపోయారు మరియు చివరికి భారత్ ఆధిపత్యం చెలాయించిన రోజున ఎర్లీ స్టంప్‌లను బలవంతం చేశారు.






తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| ఆదివారం 29 సెప్టెంబర్ - 2024 || పేజీలు : 8


# దసరాలోపు వర్సిటీలకు కొత్త వీసీల నియామకం..



**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలోని సర్కార్ యూనివర్సిటీలకు కొత్త వీసీల నియామక ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. దసరా నాటికి వీసీల నియామక ప్రక్రియ పూర్తికానుంది.కొత్త వీసీల నియామకం కోసం ఏర్పాటైన సెర్చ్ కమిటీల సమావేశాలు అక్టోబర్ 3 నుంచి నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. 3, 4 తేదీల్లో షెడ్యూల్ ఖరారు చేసింది. బాసర ట్రిపుల్ ఐటీ, మహిళా యూనివర్సిటీ మినహా రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 10 యూనివర్సిటీలకు ప్రభుత్వం గతంలో సెర్చ్ కమిటీలను నియమించింది. ఆయా యూనివర్సిటీల వీసీ పోస్టుల కోసం వచ్చిన దరఖాస్తులను ఈ కమిటీలు పరిశీలించి ఒక్కో యూనివర్సిటీకి ముగ్గురి పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేస్తాయి. కాగా, 10 వీసీ పోస్టులకు 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. మార్చి 21తో వీసీల పదవీకాలం ముగియగా.. ప్రస్తుతం అన్ని యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జ్ వీసీలుగా ఐఏఎస్‌లు వ్యవహరిస్తున్నారు.

# 'స్వచ్ఛత హి సేవకు అనూహ్య స్పందన'



**తుర్కయంజాల్,సెప్టెంబర్ 28:( శాసనసభ ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హి సేవకు అనూహ్య స్పందనకు లభిస్తోంది. తొర్రూరులో సెంటర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి విశేషస్పందన వచ్చింది. విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్, పాలకమండలి సభ్యులు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి చైర్ పర్సన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో Steps చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ,కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, కంబాలపల్లి ధన్‌రాజ్, నారని కవితాశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, కొండ్రు మల్లేశ్, రేవల్లె హరితాయాదగిరి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, వార్డు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# మెడికల్ షాప్ లో అగ్ని ప్రమాదం




**మేడ్చల్, శాసన సభ ప్రతి నిధి :** మేడ్చల్ జిల్లా సూరారం చౌరస్తా లోని ఆదిత్య మెడికల్ షాప్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షాప్ ముందు బాట్రీ బైక్ చార్జింగ్ పెట్టడంతో వాహనం నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.దీంతో షాపు అద్దాలు పగిలి పోయి లోపలికి మంటలు వ్యాపించాయి. పార్క్ చేసిన బైక్ మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. ఈ సంఘటనలో ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది. ప్రధాన రహదారి కావడంతో మంటలు చెలరేగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదురుకున్నారు. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. షాప్ లో మంటలు వ్యాపించడంతో గమనించిన షాప్ సిబ్బంది వెంటనే బయటకు పరుగులు పెట్టడంతో ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. అయితే ఈ ఘటనలో ఆదిత్య మెడికల్ షాప్ మంటలు వ్యాపించడంతో పూర్తీగా దగ్ధం అయ్యింది.

# ధర్మపురి వెంకటమ్మ మృతి బాధాకరం :- రవీంద్ర కుమార్



**దేవరకొండ సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** పిఏపల్లి గ్రామానికి చెందిన ధర్మపురి వెంకటమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం పిఏపల్లి ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెంకటమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంకటమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అద్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ సర్పంచ్ దేపవత్ నరేందర్,బొడ్డుపల్లి మహేందర్, రమావత్ తులిసిరాం,కర్నాటి రవి,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు

# బూరుగు మల్లయ్య సేవలు చిరస్మరణయం

## - ఎంపీ కుందూరురఘువీర్ రెడ్డి.







**చింతపల్లి, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** సేవా దృక్పథంతో పనిచేసే ప్రతి వ్యక్తిని ప్రజలు గుర్తించుకుంటారని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీరారెడ్డి పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండలం పరిధిలోని నెల్వాలపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపిటిసి భర్త బూరుగు ధనమ్మ భర్త బూరుగు మల్లయ్య గత సంవత్సరం మృతి చెందారు. వారి సంవత్సరికం జ్ఞాపకార్థంగా గ్రామంలో వారి కుమారులు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన పలువురు నాయకులు. వారు గ్రామానికి చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు పల్ల వెంకట్ రెడ్డి, యాదగిరి రావు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్, కంకణాల వెంకట్ రెడ్డి పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, బంధు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేరడుగొమ్ము మండల విద్యాశాఖ అధికారిగా రఘు



**దేవరకొండ, సెప్టెంబర్ 28 శాసనసభ నిష్పత్తినిధి :** జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఆదేశాల మేరకు శనివారం దేవరకొండ నియోజకవర్గం నేరేడుగోమ్ము మండల విద్యాశాఖ అధికారిగా రఘు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు నేరడుగోమ్ము మండలపి ఆర్ టి యు,టీఎస్ యుటిఎఫ్, సంఘ నాయకులు వారికి స్వాగతం పలుకి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తాను అన్ని విధాలుగా విద్యాభివృద్ధి కోసం పనిచేస్తూ సంఘాల నాయకులు కలుపుకొని మండలంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. సంఘాలు ఏవైనా విద్యార్థుల భవిష్యత్తు కోసమే నా జీవిత లక్ష్యం అన్నారు. మండలంలోని ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సలహాల సూచనలతో విద్యాభివృద్ధికి కృషి చేసేందుకు ప్రతి ఒక్కరం సమైక్యంగా ముందుకు వెళ్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు, యుటిఎఫ్ సంఘ నాయకులతో పాటు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని మండల విద్యాశాఖ అధికారి రఘును ఘనంగా సన్మానించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి



**యాచారం,సెప్టెంబర్28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో శనివారం హెచ్.ఎస్.బి.ఎస్, బి.ఏ.ఐ.ఎఫ్ సంస్థల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం పర్యావరణ పరిరక్షణకై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతూ పర్యావరణహితమైన జీవనశైలి అలవర్చుకుంటేనే భూగోళంపై మానవాళి జీవన మనుగడ సాధ్యమని అన్నారు.భవిష్యత్తు తరాలకు ఏమైనా ఇవ్వాలనుకుంటే చెట్లు నాటడం కన్నా మించిన కానుక లేదన్నారు. ప్రతిఒక్కరు రెండేసి మొక్కలు నాటాలని,పర్యావరణ వాతావరణంలో స్వల్ప మార్పులు వస్తున్న నేపథ్యంలో అందరూ మొక్కలు నాటడం గానీ లేదా నీటి సంరక్షణ చూసుకోవడం చేయాలి. ఈ విధంగా అందరూ పర్యావరణాన్ని కాపాడాలని కోరుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సహజ వనరులను కొల్లగట్టడాన్ని నివారించగలిగితేనే భవితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ బి ఎస్, బి ఏ ఐ ఎఫ్ తరపున పీటర్ పాట్రిక్స్, సాయికుమార్, ముత్యం రాజు ,రవీందర్ శివరాజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విధేయతకు పట్టం

- మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా దొంతం అలివేలు సంజీవరెడ్డి.
- పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రత్యేక గుర్తింపు.
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**చింతపల్లి సెప్టెంబర్28:( శాసనసభ ):** మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా దొంతం అలివేలు సంజీవరెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తో కలుపుకొని మొత్తం 18 మంది సభ్యులతో నూతన కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అగ్రికల్చర్ అండ్ కోపరేషన్ డిపార్ట్మెంట్ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ రెండేళ్లపాటు కొనసాగనుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.. కాంగ్రెస్ పార్టీ తో నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని కలిగిన చింతపల్లి మండలం వింజమూరు గ్రామ వాస్తవ్యులు దొంతం సంజీవరెడ్డి సతీమణి దొంతం అలివేలు ను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించటం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా దొంతం అలివేలు సంజీవరెడ్డి మాట్లాడుతూ తమను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నామినేట్ చేసిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృత్తతలు తెలిపారు.



# తన తుపాకీతో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య



**అదిబట్ల, సెప్టెంబర్ 28 :** శాసన సభ :రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం తెల్లవారుజామున ఏ ఆర్ కానిస్టేబుల్ దూసరి బాలకృష్ణ గౌడ్(28) తన పిస్టల్ తో కాల్చుకొని ఆత్మహత్య, చేసుకొన్నాడు. తెల్లవారుజామున బాత్రూం గదిలోకి వెళ్లి, తలుపులు మూసివేసి, తన సొంత ఆయుధంతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడులి మృతదేహాన్ని ఆదిభట్ల పోలీసులు, నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి స్వగ్రామం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల. బాలకృష్ణ ఆన్లైన్ గేమ్స్ బానిసై చేసుకున్నట్లు సమాచారం.

# రిసెప్షన్ వేడుకలో చండూర్ మాజీ సర్పంచ్ కోడి.గిరిబాబు



**చండూర్, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** చండూర్ మండలం లో ఉడుతలపల్లి వి.ఎల్.జి. ఫంక్షన్ హాల్ లో చండూర్ మునిసిపాలిటీ 1 వ వార్డు కు చెందిన ఎం.డి. షరిప్ కుమారుడి రిసెప్షన్ వేడుకలో శుక్రవారం నాడు పాల్గొన్ని వరుడిని ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ కోడి. గిరిబాబు, బెల్లంకొండ. శేఖర్, ఖలీల్, పున్న. సైదులు, ఏక్బల్, శ్రీను, ఆదిల్, ఆలీం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు



**చండూర్, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** తెరటిపల్లి గ్రామశాఖ, సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద షాహిద్ భగత్ సింగ్ 117జయంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ హాజరై మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి తో నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని ఆయన ఆశయాలు యువతీ యువకులకు సాధించాలన్నారు. భగత్ సింగ్ ఉరికంభం ఎక్కి కూడా తన మరణం శాశ్వతం కాదని ఉరితాడును ముద్దాడిన ఏకైక భారతీయ వారసుడు భగత్ సింగ్ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి యువకులు ముందుండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ అచ్చెన శ్రీనివాసులు ,వల్లూరు శ్రీశైలం ,వావిళ్ళ నరసింహ్మా, గిరి భిక్షం , అచ్చిన బీరప్ప, బండ మల్లయ్య ,వల్లూరు జంగయ్య, మాధగాని జంగయ్య, బండారి వెంకన్న, మలిగే శివ, పబ్బు మారయ్య, కట్ట రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా జమ్ముల వెంకటేష్ గౌడ్

**మర్రిగూడ,సెప్టెంబర్28:( శాసనసభ ):** మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా యారగండ్ల పల్లి గ్రామానికి చెందిన జమ్ముల వెంకటేష్ గౌడ్ ను శనివారం నియమించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తమను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నామినేట్ చేసిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ కు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృత్తతలు తెలిపారు.



# పెండింగ్ లో ఉన్న ఈ.ఎస్.ఐ, సి-ఈ.పి.ఎఫ్.

## జీతాలు చెల్లించాలని వినతి పత్రం అందజేత




**చండూర్, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** చండూర్ మున్సిపాలిటీ లో పని చేస్తున్న కార్మికులు మాకు ఈ.ఎస్.ఐ.సి. గత 10 నెలలుగా చెల్లించడం లేదని శనివారం మున్సిపల్ కమీషనర్ లేకపోవడం తో మునిసిపల్ మేనేజర్ అరుణా కుమారి, అకౌంటెంట్ పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మేము హెల్త్ చెకప్ చేసుకునే క్రమంలో మా యొక్క ఈ.ఎస్.ఐ.సి. అకౌంట్ బ్యాంకులో ఉండడం జరిగింది. మేము ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందని చెప్పారు. విధులు నిర్వహిస్తున్నపుడు ఆకస్మాత్తుగా మాకు జరగరానిది ప్రమాదం జరిగితే ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. మాకు పి.ఎప్. డబ్బులు, ఈ.పి.ఎప్.అకౌంట్ లో జమ కావడం లేదని అన్నారు. పెండింగ్ లో ఉన్నమా జీత భత్యాలు చెల్లించాలని వినతి పత్రంలో కోరారు. మాకు జీతాలు చెల్లించకుంటే మా కుటుంబాలు ఎలా గడిపేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.రామ్, ఎ.నరిసింహ, ఆర్ .అనిత, బి.గణేష్, జి. మల్లేష్, పి. మంజూల, పి.నీరజ్, బి. విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవ అవగాహన కార్యక్రమం



**చండూర్, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** స్వచ్ఛ-భారత్ స్వచ్ఛ-తెలంగాణలో భాగంగా స్థానిక చండూరు మున్సిపాలిటీలోని సన్ షైన్ హై స్కూల్ నందు పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ప్రథమ బహుమతి స్నిఖిత, ద్వితీయ బహుమతి పార్థు నందిని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛత, పరిశుభ్రత, పచ్చదనము గురించి వివరించారు. మన పరిసరాలు స్వచ్ఛంగా ఉండడం ద్వారా మన మనసు కూడా స్వచ్ఛంగా ఉండి మన పెరుగుదలకు ఉన్నత స్థాయికి వెళ్లడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భారతదేశాన్ని స్వచ్ఛభారత్ గా మార్చుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులందరూ కలిసి భారతదేశాకారంలో మరియు స్వచ్ఛత హీ సేవ ఎస్ హెచ్ ఎస్ అక్షరమాల ఆకారంలో ఆసీనులైనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవి కాంత్, మున్సిపాలిటీ అధికారులు అరవింద్, యాదయ్య, విజయలక్ష్మి ,లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**తుర్కయంజాల్,సెప్టెంబర్ 28:( శాసనసభ ) :** తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని పారిశుద్ధ్య సిబ్బందికి తొర్రూర్ లోఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయిస్తామన్నారు. కార్మికుల ఆరోగ్యం పట్ల కౌన్సిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలుకొత్త కురుమ మంగమ్మ,కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, కంబాలపల్లి ధన్‌రాజ్, నారని కవితాశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, కొంద్రు మల్లేశ్, రేవల్లె హరితాయాదగిరి, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వెంటాడుతున్న మూసీ బాధితుల భయం.. గాంధీ భవన్ వద్ద భద్రత పెంపు




**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** మూసీ నది పరివాహక ప్రాంతంలోని ఇండ్లను కూల్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. పలు ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి, రివర్ బెడ్ మార్కింగ్ కూడా వేశారు.దీంతో బాధిత ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. మూసీ బాధితులంతా కూల్చివేతలను నిరసిస్తూ గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో గాంధీ భవన్‌తో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. మూసీ బాధితులు దాడి చేస్తారేమో అనే భయంలో గాంధీ భవన్ వద్ద భద్రత పెంచారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు, వ్యాపార సంస్థలు కోల్పోయిన వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్దాక్షిణ్యంగా రోడ్డుపై పడేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌కు బాధితులు శాపనార్థాలు పెడుతున్నారు.మూసీకి ఇరువైపులా 2 కిలోమీటర్ల డ్రోన్ సర్వే..కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని నెలల కిందట మూసీకి ఇరువైపులా 2 కిలో మీటర్ల మేర డ్రోన్ సర్వే చేపట్టింది. ఆ సర్వేలో ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్ జోన్‌లో ఎన్ని ఆక్రమణలున్నాయో సర్వే చేశారు. జీయో ఇన్ఫర్మేషన్ సిస్టం(జీఎస్ఐ)తో అనుసంధానం చేశారు. కాగా, ఈ సర్వేలో రివర్ బెడ్(నది గర్భం)లో 2,116 నిర్మాణాలు, బఫర్ జోన్‌లో మరో 7,850 నిర్మాణాలున్నాయని అధికారులు గుర్తించారు. ఇప్పుడు రెవెన్యూ అధికారులు వాటికే మార్కింగ్ చేస్తున్నారు. అయితే రివర్ బెడ్‌లో ఉన్న అన్ని నిర్మాణాలకు అధికారులు మార్కింగ్ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. కూల్చివేతలు ప్రారంభమయ్యాక మార్కింగ్ వేసినవి..వేయనివి అన్నీ మూసీలో కలిసిపోతాయి. కేవలం అధికారులు మార్కింగ్ వేసిన వారికి మాత్రమే డబుల్ బెడ్రూంలు కేటాయించనున్నారు. మిగిలిన వారు రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడనున్నదని సామాజికవేత్తలు చెబుతున్నారు.

# గురునానక్ విద్యాసంస్థలలో "యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్"







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్య సంస్థలలో శనివారం తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీఎస్ ఏ ఎన్ బి) ఆధ్వర్యంలో "యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్" నిర్వహించడం జరిగింది. తెలంగాణలోని కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు డ్రగ్స్ వినియోగం వాటి పర్యవసానాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుబ్బరామి రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టి ఎస్ ఏ యెన్ బి ), ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసరావు, జీవం రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ లు పాల్గొని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉన్నందున పొరుగు దేశాలు యువతను లక్ష్యంగా చేసుకుని మాదక ద్రవ్యాలకు, మత్తు మందులకు బానిసలుగా చేస్తూ మన దేశ భవిష్యత్తును నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ద్వారా దేశంలోని యువతను నిర్వీర్యం చేయడమే ఆ దేశాల లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో, కళాశాలల విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాల గురించి అవగాహన ఏర్పరచి "మిషన్ పరివర్తన్"ని తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తోందని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి తానే ఒక సైనికుడిలా, ఒక బాధ్యతాయుతమైన పోలీస్ అధికారిగా భావించి స్పృహ కలిగి ఉండాలని, మెరుగైన సమాజం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. డ్రగ్స్ దుర్వినియోగానికి దారితీసే ఒత్తిడిని అధిగమించడానికి వారు యోగా మరియు రోజువారీ శారీరక వ్యాయామాలను చేయాలనీ సూచించారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో కళాశాల విద్యార్థుల్లో "మిషన్ పరివర్తన్"ని తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తోందని వారు తెలిపారు. ఈ క్యాంపస్‌లో ఈ రకమైన మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించడంలో సహకరించినందుకు గురునానక్ విద్య సంస్థల యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఇప్పటికే డ్రగ్స్ కు బానిసలైన వారిని ఆదుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 14446 నిరంతరం పనిచేస్తోందని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు సంబంధించిన విషయాలను తెలియజేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ను ఉపయోగించాలని వారు సూచించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ గగన్ డీప్ సింగ్ కోహ్లీ మరియు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని అధికారులు తమ విలువైన సమయాన్ని కేటాయించి కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులకు విలువైన సూచనలు అందించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకట రావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పార్థసారదే, డాక్టర్ రాజ్ కుమార్, యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్లు, ఇతర విభాగ అధిపతులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తాండూరుఎమ్మెల్యే మనోహర్ రెడ్డినిహైదారాబాద్ లోని తన నివాసంలో శనివారంఒటె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మసత్తయ్య,మంచాల మండలం వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.



**చింతపల్లి,సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి** కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మొదటిసారి చింతపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా బీజేపీ పార్టీ సీన్లు చింతపల్లి మండల శాఖ నుండి ఘన స్వాగతం పలికారు.

# చింతపల్లి,చౌరస్తాలో ఘనంగా 117 వ భగత్ సింగ్ జయంతి వేడుకలు



**చింతపల్లి, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా శనివారం ఉదయం 11 గంటలకు చింతపల్లి ఎక్స్ రోడ్డు వద్ద గ్రామ ప్రజలు యువకుల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెన్నం శేఖర్, గోవిందు రవికుమార్, వందనపు ఆంజనేయులు, మేకల నరసింహ్మ, బొలసాని సత్యనారాయణ, వనం మధు, కంబాలపల్లి చెన్నయ్య, గోవిందు ప్రసాద్, సోమరాజు ప్రదీప్, బొడ్డు మహేష్, కందుకూరి గిరి, కొప్పుల శంకర్, గజ్జ అభినవ్, భోగరాజు అజయ్, కోడిదాల శీను, కదారి కృష్ణ, పసునూరు నాగార్జున, కంచుకట్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ప్రీ స్కూల్ కార్యక్రమాలపై రివ్యూ

## - సెక్టార్ మీటింగ్ లో సిడిపిఓ సక్కుబాయి




**చింతపల్లి, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం లోని వీటినగర్ సెక్టార్ మీటింగ్ కు శనివారం నాడు సిడిపిఓ సక్కుబాయి హాజరయ్యారు. ప్రి స్కూల్ కార్యక్రమాల గురించి రివ్యూ చేశారు. అంగన్వాడి సెంటర్లు పరిశుభ్రంగా ఉండాలని, పిల్లలు అందరూ హాజరు అవ్వాలని, మెను ప్రకారం వంట చేయాలని సూచించారు.మీటింగ్ లో సూపర్ వైజర్ లు, సుగుణ, పార్వతి, సెక్టార్ పరిధిలోని అందరు అంగన్వాడి టీచర్స్ హాజరయ్యారు.

# బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇండ్లను ఎప్పటికైనా తొలగించాల్సిందే : దాన కిశోర్




**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మూసీ నది ప్రక్షాళనలో భాగంగా బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇండ్లను ఎప్పటికైనా తొలగించాల్సిందేనని మూసీ రివట్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిశోర్ స్పష్టం చేశారు.ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మూసీ, హైడ్రాపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాన కిశోర్ మాట్లాడారు.గతంలో మూసీకి భారీగా వరదలు వచ్చేవి. ఆ వరదల సమయంలోనూ నిర్వాసితులను తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. 1927లో వరదల వల్ల భారీ నష్టం జరిగింది. ఇటీవల భారీ వర్షాలు కురిసి హైదరాబాద్ మునిగిపోయింది. మొన్న దాదాపు 9 సెం.మీ. పైగా వర్షాలు హైదరాబాద్‌లో కురిశాయి. చిన్న వర్షానికే సచివాలయం ముందు వరద పోటెత్తింది. భారీ వం- ష్పాతం నమోదైతే అధికారులు కూడా ఏం చేయలేరు. ప్రజల కోసమే మూసీ అభివృద్ధి చేస్తున్నాం. మూసీ నది సుందరీకరణ కోసం ఈ చర్యలు తీసుకోవడం లేదు. మూసీ వరదల వల్ల బాధపడేది ప్రజలే. ఈ సిటీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని సీఎం నిర్ణయించారు. చారిత్రాత్మక ప్రదేశాలను అద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని దాన కిశోర్ తెలిపారు.హైదరాబాద్‌లో ప్రస్తుతం కోటి జనాభా ఉంది. మూసీ పరివాహ ప్రాంతం మురికి కూపంలా మారింది. మూసీకి వరదలు వేస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం. 2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మూసీకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ. 3800 కోట్ల వ్యయం చేస్తున్నాం. 2026 జూన్ లోపు మూసీలో మంచినీళ్లు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇళ్లను ఎకప్పటికైనా తొలగించాల్సిందే. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయిస్తాం. మూసీ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని దాన కిశోర్ పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన
# ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి



**చండూర్, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** పడమటి తాళ్లకు చెందిన జక్కర్తి స్వామి కుమార్తెకు గుండె ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ముఖ్య అనుచరుడు కోటయ్య గూడెం కు చెందిన మాజీ ఎంపిటిసి గంట సత్యం ముదిరాజు ద్వారా 20,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, గంట సత్యానికి పాపతండ్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీను, మాజీ మండల అధ్యక్షులు పల్లె వెంకన్న, కోటగూడెం సర్పంచ్ మేకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోన్ లను బాధితులకు తిరిగి అప్పగించిన
# కొండ మల్లేపల్లి పోలీసులు

- సీఈఐఆర్ యాప్ ద్వారా సెల్ ఫోన్ల రికవరీ
- భేష్ కొండమల్లేపల్లి పోలీస్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** పోయిన సెల్ ఫోన్ లను బాధితుల ఫిర్యాదులతో రికవరీ చేసి బాధితులకు అప్పగించిన కొండమల్లేపల్లి పోలీసులు. వివరాల్లోకి వెళితే తేది. జనవరి 6 నాడు కొండమల్లేపల్లి నివాసి అయిన అందుగుల నాగరాజు, ఇబ్రహీంపట్నం కు చెందిన కావలి సామా సాయికిరణ్ అనే వ్యక్తి జనవరి 17న కొండమల్లేపల్లి లో తన బంధువుల ఇంటికి వచ్చి తన సెల్ ఫోన్ ని పోగొట్టుకున్నాడు ఇవే కాకుండా తేదీ 15-07-2024 నాడు ఒకేరోజు కొండమల్లేపల్లి నివాసులైన నేతల ఆనందం, రమావత్ నాగేష్, నాంపల్లి, దేవత్ పల్లి గ్రామాలకు చెందిన జగన్మోహన్ రెడ్డి తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు...ఆ విషయంపై పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా తమ సెల్ ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకువచ్చిన సి ఈ ఐ ఆర్ అనే యాప్ లో నమోదు చేసి ఆ సెల్ ఫోన్లు వాడుతున్న వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు మొత్తం 5 సెల్ ఫోన్ లను శుక్రవారం అప్పగించడమైనది. కొండమల్లేపల్లి పోలీసుల సేవలను సెల్ ఫోన్ల బాధితులు కొనియాడారు.

## తహసీల్దార్ కార్యాలయంలో
## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**చింతపల్లి, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు చింతపల్లి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రమాకాంత్ శర్మ కొండా బాపూజీ లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు. స్వాతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు ఆయన చూపిన పోరాట పటిమ మరువలేమని తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 28:(శాసన సభ ) :** కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం తుర్కయంజాల్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి నేతలు మాట్లాడుతూ తెలంగాణహఉద్యమం కోసం తన సొంత ఇంటిని త్రు-ణప్రాయంగా వదిలేసిన ఉద్యమ స్పూర్తి కొండా లక్ష్మణ్ బాపూజిది అని అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ మూడేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయారని, ఎంతో కష్టపడి చదివిహపైకి వచ్చారని తెలిపారు. కొండ లక్ష్మణ్ బాపూజీ క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉంటే ఏ స్థాయికైనా ఎదుగుతారని కొండా లక్ష్మణ్ బాపూజీ నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షురా లు కొత్త కుర్మ మంగమ్మ, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, నాయకులు పుల్ల గుర్రం విజయానంద్ రెడ్డి,పద్మశాలి నేతలు గంజి సంజీవ రాయుడు నేత,జెల్ల పర్వతాలు నేత్ర,కర్నాటి అశోక్ నేత,గంజి వెంకట మల్లికార్జున్ నేత,సంగెపు మార్కండేయ నేత,మాకం రమేష్ నేత్ర,సామల మహేష్ నేత,మునగపాటి సాంబ శివ నేత,కోట పాండు నేత,పున్న హరి శంకర్ నేత,కర్నాటి బక్షమయ్య నేత,గోర్రం శ్రీనయ్య నేత,రంగ రాజశేఖర్ నేత,నారని నర్సింహా నేత,సామల మనోహర్ నేత,గోవు పర్వతాలు నేత, గానుగు యాదగిరి, పున్న శ్రీనివాస్ నేత, రంగ పాండు రంగయ్య నేత, తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఎదురెదురుగా ఢీ ఇద్దరు వ్యక్తులు దుర్మరణం





**మునుగోడు, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు అతివేగంగా ఢీ కొనగా బైక్ లు నడుపుతున్న ఇద్దర వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 3:45 గంటలకు మునుగోడు నుండి చొల్లేడు రోడ్డువద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైక్‌లు ఎదురుగా వచ్చి ఢీకొన్నాయి, ఇద్దరు బైక్ రైడర్లు రేవల్లి నాగరాజు తండ్రి ముత్తులింగం, వయస్సు 19 మునుగోడు గ్రామం. కీలు కత్తుల ఆంజనేయులు తండ్రి జంగయ్య 23 నర్సిరెడ్డి గూడెం, మర్రిగూడెం మండలం అక్కడికక్కడే మృతి చెందారు. ఒక పిలియన్ రైడర్ బొమ్మగోని నరేష్ గాయపడ్డాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని పంచనామ నిర్వహించి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు మునుగోడు పోలీసులు తెలిపారు.

# విద్యుత వైర్లు చోరీ చేసిన వ్యక్తుల అరెస్ట్



**కోదాడ శాసనసభ సెప్టెంబర్ 28:** సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని తొగర్రాయి సబ్‌స్టేషనలో విద్యుత తీగలు, సామగ్రి, కేబుల్స్ చోరీ చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి కోదాడ మున్సిఫ్ కోర్టు లో హాజరుపరిచినట్లు రూర ల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపా రు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరదల వల్ల విద్యుత స్తంభాలు కొట్టుకుపోయి, కరెంట్ స్తంభాలు తెగిపోయి మండలంలో భారీ నష్టం జరిగింది. కొట్టుకుపోయిన విద్యుత స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు, వాటికి వి ద్యుత తీగలు లాగేందుకు తీసుకువచ్చిన సామగ్రిని అధికారులు తొగర్రాయి సబ్‌స్టేషనలో భద్రపరిచారు. ఈ నెల 16వ తేదీ రాత్రి గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన దాసరి వంశీ, కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన నామాల వీరబాబు ఇరువు రూ కలిసి సబ్‌స్టేషనకు ఉన్న తాళం పగులగొట్టి అందులో 2,200 మీటర్ల వైరు, 321 మీటర్ల కేబుల్ వైరు చోరీ చేశారు.శుక్రవారం ఉదయం తెల్లవారుజామున ఆ సామగ్రిని విజయవాడలో విక్రయించేందుకు తొగర్రాయి నుంచి ఆటోలో కరెంట్ వైర్లను తీసుకెళుతున్నారు. ఈ క్ర మంలో నల్లబండగూడెం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వారిని పట్టుకుని చోరీ చేసిన వైరు, కే బుల్ వైర్లు, విద్యుత సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 2లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. విద్యుత ఏడీ వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.




# పారిశుధ్యం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు
## చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి

**తుర్కయంజాల్ ,సెప్టెంబర్ 28 :(శాసనసభ ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు.శనివారం తొర్రూరులోని ఫంక్షన్ హాల్‌లో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశుధ్యంపైనే ప్రత్యేకంగా చర్చించారు. ఇంటింట చెత్త సేకరణ, చెత్త ప్రాసెసింగ్, చెత్తను సరైన పద్ధతిలో తొలగింపుపై చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులు, కొత్త కాలనీల్లో మౌలిక సదు-పాయాల కల్పనకు తీసుకోవాల్సిన అంశాలు మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో చర్చించినట్లు చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి వెల్లడించారు.అలాగే బతుకమ్మ పండుగకు చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరి తాధన్ రాజ్‌గౌడ్,కమిషనర్ అమరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలుకొత్త కురుమ మంగమ్మ,కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, కంబాలపల్లి ధన్‌రాజ్, నారని కవితాశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, కొండ్రు మల్లేశ్, రేవల్లె హరితాయాదగిరి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ మున్సిపాలిటీలో వ్యాస రచన పోటీలు




**చండూరు, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ :** చండూర్ మున్సిపాలిటీలో అధికారులు నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కృష్ణవేణి పాఠశాలకు చెందిన కే. గీత మొదటి స్థానం, కే. శివ గణేష్ రెండవ స్థానం సాధించారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను చండూర్ మునిసిపాలిటీ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న, కౌన్సిలర్లు విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహారకర్త జి. చంద్రశేఖర్, ప్రిన్సిపల్ ఎస్కే. మహబూబ్ అలీ, వైస్ ప్రిన్సిపల్ మిల్కీ రాజు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా
## నాయిని జమున మాధవ రెడ్డి

**దేవరకొండ, సెప్టెంబర్ 28 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాయిని జమున మాధవ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ తో నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని కలిగిన కొండమల్లెపల్లి వాస్తవ్యులు నాయిని మాధవ రెడ్డి సతీమణి నాయిని జమునను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించటం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తమను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నామినేట్ చేసిన స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి నాయిని జమున మాధవ రెడ్డి కృత్జ్ఞతలు తెలిపారు.మార్కెట్ కమిటీ కూర్పులో ఎమ్మెల్యే అన్ని వర్గాలకు చోటు కల్పించడం పట్ల ఆయా వర్గాల నుండి హర్షం వ్యక్తమవుతోంది.మార్కెట్ కమిటీ పాలకవర్గం

1. నాయిని జమున మాధవ రెడ్డి (చైర్మన్)
2. తగుళ్ళ సర్వయ్య(వైస్ చైర్మన్)(బీసీ)

డైరెక్టర్లు

3. దేప సుదర్శన్ రెడ్డి(ఓసి)
4. మాధవరం గోవర్ధన్ రావు(ఓసి)
5. పగిడిమర్రి రఘురాములు (బీసీ)
6. పెద్దిశెట్టి సుధాకర్(బీసీ)
7. భూతం సైదులు(ఎస్సీ)
8. ఎస్.డి దస్తగిరి(మైనారిటీ)
9. నేనావత్ కేశ్య నాయక్(ఎస్టీ)
10. వాంకునావత్ తావుర్య నాయక్(ఎస్టీ)
11. మేకల దీప(బీసీ)
12. గుండేబోయిన రాంబాబు(బీసీ)

ట్రేడర్స్

1. కాయితి నారాయణ్ రెడ్డి
2. దొడ్డి సుధాకర్

ఎక్స్ అఫిషియో

జాలె నరసింహ్మా రెడ్డి(పిఏసిఎస్ చైర్మన్-చిత్రియాల).



